Andhra Jyoti, Vijayawada. Regd. No. H. 543 ఉదయం ★★ Telephone: 1343

చందా రేట్లు

	ఏజెంట్ ద్వారా రు. వ. పై.	పోస్టుద్వారా రు. వ. పై
ఒక మాసానికి	2 65	2-75
మూడు మాసాలకు	7-75	8-00
ఆరు మాసాలకు	15-50	16-00
సంవత్సరానికి	31-00	32-00

సర్క్యులేషన్ మేనేజర్
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ 2.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

ప్రాసెస్ బ్లాకులు
హాఫ్‌టోన్, లైన్ బ్లాకులు
సకాలంలో చేసి యివ్వగలము
వివరాలకు వ్రాయండి వదునూరు వ్రాయండి:
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

సంపుటి 6 :: సంచిక 58 | విజయవాడ, ఆగస్టు 28, 1965 శనివారం | 6 పేజీలు :: 8 పైసలు

ఆక్రమించిన మూడు పాక్ స్థావరాలలో సుస్థిరతకు చర్యలు

కాశ్మీర్‌లోని తిత్వాల్‌రంగం పరిస్థితిపై న్యూఢిల్లీలో అధికార ప్రతినిధి వివరణ

యుద్ధ విరమణ శ్రేణివద్ద సంఘర్షణలు కొనసాగుతున్నట్టు వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 27—

తిత్వాల్ రంగంలో గత 25 వ తేదీన ఆక్రమించుకున్న మూడు పాకిస్తానీ స్థావరాలవద్ద భారత సైనికులు తమ పరిస్థితిని సుస్థిరం చేసుకుంటున్నట్టు అధికార ప్రతినిధి ఒకరు నేడిక్కడ వెల్లడించారు

ఈ మూడు స్థావరాలలో రెండవ దానిని ఆక్రమించుకున్నప్పుడు మన్గుకు పాకిస్తానీ సైనికులను మన సైనికుల బైదీయుడుగా పట్టుకున్నట్టు లోగడ ప్రకటించడం జరిగింది అయితే ఐదుగురు పాకిస్తానీ సైనికుల వట్టు బట్టారని, ఒకరు మరణించారని తాజావార్తల వల్ల తెలియవచ్చినట్టు ఈ ప్రతినిధి పేర్కొన్నారు.

గత 24 గంటలలో యుద్ధవిరమణ రేఖ వెంబడి పాకిస్తానీ సైనికులు కాల్పులు జరుపుతూనే వున్నారని, పూంచ్ పట్టణంపై కూడా కాల్పులు జరిగాయని ఈ ప్రతినిధి పేర్కొన్నారు. పాకిస్తానీయ తుపాకీగుండ్లు పట్టణం పొలిమేర ప్రాంతాలపై పడ్డాయని, పరిణామంగా ఒకపౌరుడు మరణించాడని ఈ యన పేర్కొన్నారు.

యూరీ రంగంలో కూడా పాకిస్తానీ సైనికుల మనకు చెందిన స్థావరాలపై కాల్పులు జరపగా, మన సైనికులు ఎదురు కాల్పులు జరిపారు. ఇద్దరు పాకిస్తానీ సైనికులు మరణించారు.



విజయవాడలో జరిగిన డెల్టా రైతుల మహాసభలో పి. సి. సి. అధ్యక్షులు శ్రీ పి. తిమ్మారెడ్డి, శ్రీ కందుల ఓబులరెడ్డి ప్రభృతులు పాల్గొన్నప్పటి చిత్రం

వెనుదిరిగిపోయిన పాక్ దుండగులు

తిరిగి రామని చెప్పిన వృత్తాంతం

న్యూఢిల్లీ, ఆగస్టు 27—ఆహార పదార్థాలు, మందుగుండు సామగ్రి అయిపోయిన తరువాత పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోకి రెండువందల మంది తన సహచరులు వెనుదిరిగి పోయారని బందీకృతుడైన ఒక దుండగుడు వెల్లడించినట్టు అధికార ప్రతినిధి తెలియజేస్తున్నారు.

ఒక వారం రోజులక్రితం యుద్ధ విరమణ శ్రేణిని దాటి వారు వెనుదిరిగి వెళ్ళిపోయారు.

జమ్మూ, కాశ్మీర్ ప్రాంతాలకు తిరిగి రామని చాలమంది సహచరులు చెప్పారని ఆ దుండగీడు తెలియజేశాడు.

వెనుదిరిగిపోయిన పాక్ దుండగులలో ప్రస్తుతికి స్థాయి దిగజారిపోయిందన్న విషయం స్పష్టంకాగలదని, దుండగీడును ప్రశ్నించి సమగ్రమైన సమాచారం సేకరించిన అధికారి తెలియజేశాడు.

కాశ్మీర్ చర్యకు ఎస్.ఎస్.పి. హర్షం

న్యూఢిల్లీ, ఆగస్టు 27— కాశ్మీర్‌లోయుద్ధ విరమణ శ్రేణి వెంట పాక్‌దుండగులను ఏరివేయడానికి భారత ప్రభుత్వం తీసుకొన్న వేటన్నదైన చర్యను సంయుక్త సోషలిస్టుపార్టీ జాతీయసంఘటనకారు విన్న జరిపినట్టుగా ప్రకటించారు.

పాకిస్తాన్‌తో సమస్యను ఏర్పరచుకొనే విధానాన్ని అన్వేషించే విధంగాను, పాకిస్తాన్‌లోని "స్వాతంత్ర్య" శక్తులను ప్రోత్సహించే విధంగాను ప్రభుత్వాన్ని అంగీకరించేయాలని వారు ప్రజలను కోరుతూ ఒక తీర్మానం చేశారు.

భారత సేనల వీరోచిత చర్యలు

శ్రీనగర్, ఆగస్టు 27—దుండగుల ఏరివేత కార్యక్రమంలో మన సైన్యాలు ప్రదర్శించిన వీరోచిత సాహస కృత్యాలు ప్రజలమంది వారికి అభినందిస్తున్న ఆదరణల వివరాలు తెలియవస్తున్నాయి.

శ్రీనగర్‌కు సమీపంలో బాగ్ అనే చిన్న గ్రామం ఉంది. గత 18వ తేదీన రాత్రి దుండగులు పర్వత సమీపంలో గుమిగూడి ఉండడం గ్రామస్థులు చూచారు. వెంటనే సహాయంకోసం సైన్యాలకు కబురు పంపించారు.

కొద్దిమంది సైన్యంతో ఒక జూనియర్ కమీషన్డ్ అధికారి వచ్చాడు. వాడు గ్రామ పంచాయతీ కార్యాలయంవద్దకు చేరగానే దుండగులు గ్రామంపై కాల్పులు సాగించడం ప్రారంభించారు.

పంచాయతీ పరిహద్దు గోడ ఆధారంగా మన సైన్యాలు కాల్పులు జరిపాయి.

జూనియర్ కమీషన్డు అధికారి సాహసంతో కొద్దిమంది జవానులతో శత్రువులతో మరింత సమీపంలోకి వెళ్ళి ఆకస్మాత్తుగా వారిపై కాల్పులు సాగించి వారలను ఆశ్చర్య చకితుల కావించారు. కొంత మంది దుండగులు మరణించారు. మిగిలిన వారు చెల్లాచెదరయి పోయారు.

జూనియర్ కమీషన్డు అధికారికి శ్రీనగర్‌లో గాయాలయినాయి. గాయాలతో ఆయన పడిపోయినప్పుడుకూడా ఆయన చేతి వేళ్ళ "ట్రిగర్" మీదనే ఉంది.

ఆయన ప్రస్తుతం ఆసుపత్రిలో కోలుకుంటున్నారు. పదిమంది దుండగులు మరణించి ఉంటారు.

గ్రామస్థులు ఆయనకు కృతజ్ఞతను వెల్లడించారు. కమాండింగ్ అధికారి కూడా కృతజ్ఞతను వెల్లడించారు.

"వ్యవసాయ కృషి కుంటుపడితే ప్రమాదం"

డెల్టా రైతుసదస్సులో శ్రీతిమ్మారెడ్డి హెచ్చరిక

కృష్ణాజిల్లా కర్షక సమస్యలపై సమగ్ర చర్చ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, ఆగస్టు 27—

కాశ్మీర్‌లో యుద్ధమేఘాలు అలముకొన్నవని, యుద్ధం ఎంత ప్రమాదకరమో దానికంటె వ్యవసాయరంగంలో ఉత్పత్తి కుంటుపడితే అంతకంటె తీవ్రపరిస్థితి ఏర్పడగలదని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పి. తిమ్మారెడ్డి నేడిక్కడ హెచ్చరించారు.

ఆంధ్రప్రదేశ్ కృషిక సమాజ్ ఆధ్వర్యాన నేడు ఉదయం ఇందిర కృష్ణాజిల్లా రైతు మిల్లర్స్ హోటలో జరిగిన డెల్టా రైతుల సదస్సుకు అధ్యక్షత వహిస్తూ ఆయన పై విధంగా పేర్కొన్నారు. కృష్ణా, ఉభయ గోదావరి, గుంటూరు, నెల్లూరు జిల్లాలలోని డెల్టా ప్రాంతం రైతుల సాధక బాధకాలను గురించి సమగ్రంగా చర్చించి, ప్రభుత్వానికి తగు సూచనలు చేయడానికి ఈ సదస్సు రెండు రోజులపాటు జరుగుతుంది. రేపు సాయంత్రం వివిధ సమస్యలపై తీర్మానాలను ఆమోదిస్తారు.

సదస్సుకు శ్రీయుతులు కాకాని వెంకటరత్నం, పేట బాపయ్య, కరణం రామస్వామి చౌదరి వడ్డే శోభనాద్రి కృష్ణా జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు, ఆంధ్రజ్యోతి శ్రీ సుందరి వెంకట కృష్ణారావు, కృషికి సమాజ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కృష్ణా జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కొండవల్లి కృష్ణారెడ్డి కృష్ణా జిలా లోకల్ బోర్డుకు అధ్యక్షులు శ్రీ కలపాల సూర్యప్రకాశరావు కృష్ణా మార్కెటింగ్ సొసైటి చైర్మన్ శ్రీ కట్టూరి శేషగిరి, శ్రీ పి. బాలరెడ్డి ప్రభృతులు హాజరయ్యారు.

సదస్సు ప్రారంభానికి పూర్వం రైతుల ఇష్టాగోష్ఠి సమావేశంలో కృష్ణాడెల్టా రైతు సమస్యలను చర్చించారు.

కాల్వల పూడిక, నీటి సమస్య, మురుగు పారుదల పథకాలూ కల్పన మున్నగు పెక్కు సమస్యలను ప్రస్తావించడం జరిగింది.

రిప్యూటీ చీఫ్ ఇంజినీర్ శ్రీ ఎన్. మల్లారావు వాటిపై అధికార సమాచారం తెలియజేస్తూ, కృష్ణా జిల్లాకు నీటిని సమకూర్చే కాల్వలలో మూడు మైళ్ళ లోపు అలకు అరు అరుగుల మేరకు మేట వేసినదని అన్నారు.

దానిని తీయడంలోని ప్రధానమైన చిక్కు ఆ మట్టిని ఎక్కడ పోయడం అనేదేనన్నారు. ఇంత మట్టిని విజయవాడలో కాల్వ గట్టులపై పోయడం సాధ్యపడదని ఆయన పేర్కొన్నారు.

ఇందుకు ప్రత్యామ్నాయంగా దవళేశ్వరం నుంచి డ్రెడ్జర్ తీసుకొన్నారని దానితో కాల్వలో 20 అడుగుల మేర అడుగు అడుగున్నర ఇసుక పూడికను తీసివేయడానికి కృషి జరుగుతుందని అన్నారు.

(మిగతా 4 వ పేజీలో)

లోకంతీరు

"ఈ ఏవిహూ దాలా బాగుందోయ్! ఇవాళ పెడితే రేపు ఉదయందాకా చూడొచ్చు!"

మహారాష్ట్ర కోస్తాలో గుర్తుతెలియని విమానం

గత 17 వ తేదీన కనిపించినట్టు వెల్లడి

దీనిపై తగు సమాచారం తెలుపవలసిందిగా హోం, రక్షణమంత్రులకు లోకసభస్పీకర్ ఆదేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 27—

మహారాష్ట్ర పశ్చిమకోస్తాలో మురుడ్ సమీపంలో ఈనెల 17 వ తేదీన గుర్తుతెలియని విమానం కనిపించిన సంఘటనపై వచ్చిన ప్రశ్నలకు సమాధాన మివ్వడానికి 31 న తేదీన సభకు హాజరు కావలసిందిగా కేంద్ర హోంమంత్రిని, రక్షణమంత్రిని, పౌరవిమానయాన శాఖమంత్రిని లోకసభ స్పీకర్ శ్రీ హుకుమ్ సింగ్ నేడు ఉత్తర్వు చేశారు.

గుర్తు తెలియని విమానమేది విమానాశ్రయంలోని రాడార్ యంత్రంలో కనిపించలేదని పౌరవిమానయాన శాఖ వ్యవహారాలు కూడా నిర్వహిస్తున్న రక్షణ శాఖ మంత్రి శ్రీ యశ్వంత్ రావ్ చవ్హాన్. మురుడ్ ప్రాంతంలో గుర్తు తెలియని విమానం కనిపించిన సంఘటన రాష్ట్రం భద్రతకు సవాలుగా పరిణమించిన సమస్యకాబట్టి హోంమంత్రి తగిన సమాధానం ఇవ్వాలని ప్రతిపక్షం వారు పట్టబట్టగా, స్పీకర్‌పై చర్య తీసుకున్నారు

ఈ సంఘటనలో భద్రత సమస్య ఇమిడి వున్నదన్న విషయాన్ని తాను కూడా అంగీకరిస్తున్నానని అంతుచేత హోంమంత్రి దీనిపై తగు సమాచారాన్ని తెలపవలసి వుందని స్పీకర్ పేర్కొన్నారు.

శ్రీ హెమ్‌దాసువా (పి. ఎస్. పి) కాలింగ్ అటెన్షన్ నోటీసు ద్వారా పై సమస్యను లేవనెత్తారు

రవాణా శాఖ మంత్రి శ్రీ రాజ బహదూర్ మాట్లాడుతూ పౌరవిమానయాన శాఖాధికారులు రాడార్ యంత్రాలు మొత్తం సముద్రతీరానికి వినియోగవడేవి కావనంటుచేత మహారాష్ట్ర తీరంలో గుర్తు తెలియని విమానం కనిపించినదీ లేనిదీ హోంమంత్రిగారే చెప్పవలసి వున్నదని అన్నారు.

హోం మంత్రి శ్రీ నందా మాట్లాడుతూ శ్రీ హెమ్‌దాసువా లేవనెత్తిన సమస్య పౌరవిమానయాన శాఖకు సంబంధించినది కానందుచేత, ఆయన పంపిన నోటీసును ఆ శాఖాధికారులకు పంపడం జరిగిందని అయినప్పటికీ మైన్న ప్రకటించారు.

ఈ సమస్యపై మరొక రోజున సమాధానం చెప్పడానికి సిద్ధపడగలనని చెప్పారు.

తాను నోటీసును హోంమంత్రికే పంపానని కాని దానిని ఆయన పౌర విమానయాన శాఖవారికి బదిలీ చేశారని శ్రీ హెమ్‌దాసువా అన్నారు.

ప్రొఫెసర్ హిరేన్ ముఖర్జీ (కమ్యూనిస్టు) గుర్తుతెలియని విమానం కనిపించిన సంఘటనలో రాష్ట్రం భద్రత సమస్య ఇమిడి వున్నదని చెప్పారు.

తొలుత శ్రీ హెమ్‌దాసువా మాట్లాడుతూ మురుడ్ (మహారాష్ట్ర) నుంచి భువనేశ్వర్ (ఒరిస్సా) వరకు దొంగరవాణా చర్యలు జరిపే మిత్రవిదేశ విమానాలు భారత గగన సరిహద్దు అతిక్రమిస్తున్న సంఘటనలు తరచు జరుగుతున్నవి. అంతర్జాతీయ దొంగల ముఠాలకుంటి దొంగవ్యాపారులకుంటి కీలకాన్ని రక్షించడానికి ప్రభుత్వం ఎట్టిచర్యలు తీసుకున్నదో తాను తెలుసుకొనగోరుతున్నానన్నారు.

శ్రీ ఫజులుర్ రహమాన్

హైదరాబాద్, ఆగస్టు 27— విద్యాశాఖ రిటైర్డు డైరెక్టర్ శ్రీ ఫజులుర్ రహమాన్‌ను అలీగఢ్ ముస్లిం యూనివర్శిటీ ప్రొ-వైస్ ఛాన్సలర్‌గా నియమించారు.

వాషింగ్టన్, ఆగస్టు 27— భద్రత సంబంధంలో అమెరికా ప్రతినిధిగా ప్రముఖ నీగ్రో విద్యావేత్త డాక్టర్ జేమ్స్ ఎం. నాథ్రిన్‌ను నియమించినట్టు ప్రెసిడెంట్ జాన్సన్ ప్రకటించారు.

శ్రీ సుందరయ్యకు పాస్‌పోర్టు మంజూరు

చికిత్సకై రేపే ఢిల్లీమీదుగా మాస్కోకు ప్రయాణం

హైదరాబాద్, ఆగస్టు 27— మాస్కో వెళ్ళి చికిత్స చేయించుకోవడానికై అఖిలభారత కమ్యూనిస్టు నాయకుడు సుందరయ్యకు కేంద్ర ప్రభుత్వం పాస్ పోర్టును మంజూరు చేసింది. శ్రీ సుందరయ్య ప్రస్తుతం ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

ఈనెల 29 వ తేదీన శ్రీ సుందరయ్య ఢిల్లీవెళ్ళి అక్కడనుంచి మాస్కో వెడతారు. ఆయనవెంట ఆయన సతీమణి శ్రీమతి లీలా సుందరయ్య కూడా రష్యా వెడతారు.

ప్రస్తుతం రిజెన్సీలో ఉన్న డాక్టర్ శేషారెడ్డికూడా శ్రీ సుందరయ్య వెంట ఢిల్లీ వరకు వెళ్ళడానికి ప్రభుత్వం అనుమతి నిచ్చింది.

న్యూఢిల్లీ అగస్టు 27— రష్యాకు భారత ప్రభుత్వ వాణిజ్య బృందం ఎనిమిది లక్షల రూపాయల విలువగలిగిన అరటి పండ్లను ఎగుమతి చేస్తుంది.

ఈ మేరకు రష్యా వాణిజ్య బృందానికి, ప్రభుత్వ వాణిజ్య సంస్థకు మధ్య గత వారంలో ఒప్పందం జరిగింది.

ఏడు లక్షల రూపాయల విలువగలిగిన మామిడిపండ్ల రసాన్ని ఎగుమతిచేయడానికి కూడా ఒడంబడిక జరిగింది.

ఇండియా చర్య పట్ల పాకిస్తాన్‌లో ఆక్రోశం

ప్రతీకారం చేయాలని ఉర్దూ పత్రికల ఉన్మాదధోరణి

కరాచీ, ఆగస్టు 27—

ఇండియా సేనలు కాశ్మీర్‌లో యుద్ధవిరమణ శ్రేణిని అధిగమించి, రెండు స్థావరాలను స్వాధీనం చేసుకొనడంపట్ల పాకిస్తాన్ దేశమంతట ఆగ్రహావేశాలు చెలరేగాయి ప్రతీకార చర్యను తీసుకొని తీరాలన్న అభిప్రాయాన్ని మొత్తంమీద అన్ని వర్గాలు వ్యక్తపరుస్తున్నాయి.

అయితే, ఇంతవరకు పాకిస్తాన్ ప్రభుత్వం మౌనంగానే వున్నది.

అజాద్ కాశ్మీర్‌లోని టిత్వాల్ ప్రాంతంలో జాగరూకతతో అందోళ కో పరిస్థితులు వస్తున్నాయి. కాశ్మీర్‌లో యుద్ధ విరమణ శ్రేణికి ఇవతల వున్న మరి రెండు స్థావరాలను ఆక్రమించడానికి ఇండియా ప్రభుత్వం తీసికొన్న చర్య ప్రధానమైనదిగా వారు భావిస్తున్నారు.

తనపై దెబ్బ తీయడానికి శత్రువును ఇక ముందెన్నడూ అవకాశ మీయరాదన్న భారత ప్రజల కృతనిశ్చయాన్ని భారతదేశ శక్తి సామర్థ్యాలను, భారతప్రజల అభిమతాన్ని రెండు స్థావరాలను కోల్పోయినట్లు కన్నురావచ్చిందినుంచి జారీచేసిన అధికార ప్రకటన ఒప్పుకున్నది.

యుద్ధ విరమణ శ్రేణికి ఇవతలి వైపున వున్న అయిదు స్థావరాలను ఇండియా ఇప్పటికి ఆక్రమించుకున్నది. అందులో కాశ్మీర్ ప్రాంతంలోని మూడు ఇండియా సేనలు ఒక దానిపై మరొకటి మోహరించి వున్న లడఖ్ ప్రాంతానికి వెళ్ళే కీలకమయిన రహదారివద్దవున్నాయి. మిగిలిన రెండు టిత్వాల్ ప్రాంతంలోనివి ఈప్రాంతం అజాద్ కాశ్మీర్ రాజధాని ముజఫరాబాద్‌కు చేరువగా వున్నది.

ఈ స్థావరాల ఆక్రమణ గురించి ఇండియా చేసిన ప్రకటనను నేడు ఉదయం పాక్కు పాకిస్తాన్ వార్తా పత్రికలు ప్రముఖంగా ప్రకటించాయి. కొన్ని దాని ద్వితీయ స్థానమిచ్చాయి. ఒకటి, రెండు పత్రికలు మాత్రం దానిని అలక్ష్యం చేశాయి.

ఇక్కడ అందరూ ఈ విషయాన్ని గురించే ప్రధానంగా మాటాడుకున్నారు ఉభయదేశాల మధ్య కిందటి ఏప్రిల్‌లో కచ్ ప్రాంతంలో సంభవించిన సంఘటనలవంటి తీవ్రతరమైన సంఘర్షణలు చెలరేగడానికి ఇది కారణం కాగలదా అని ఊహాగానం చేస్తున్నారు.

పాక్కు వార్తా పత్రికలు ముఖ్యంగా పెద్ద పెద్ద సర్క్యులేషన్ గల ఉర్దూ పత్రికలు విరవధిక తెలియజేయడం కంటె ఇండియాపై ప్రతీకార చర్య తీసికొనాలని పాకిస్తాన్ ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. మొత్తంమీద అన్ని వర్గాలలో ఇదే అభిప్రాయం ప్రబలంగా కావచ్చున్నది.

కాశ్మీర్‌పై న్యూయార్క్‌లో జనరల్ నిమ్మో చర్చలు

న్యూయార్క్, ఆగస్టు 27—

ఐక్యరాజ్య సమితి ప్రధాన సైనిక పరిశీలకుడు జనరల్ రాబర్ట్ నిమ్మో శ్రీనగర్‌నుంచి నిన్న ఇక్కడికి వచ్చారు

ఆయన వెంటనే సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్‌తో డాక్టర్ రాల్ఫ్‌బంచ్ సమేతంగా సమితి కార్యదర్శి ఉన్నత సలహాదారులతో సమాలోచనలు జరిపారు.

ఇండియా పాకిస్తాన్ ప్రభుత్వాలతో కాశ్మీర్ సమస్యల గురించి చర్చించే నిమిత్తం డాక్టర్ బంచ్‌ను పంపాలన్న ప్రతిపాదనను ఉపసంహరించుకున్న తర్వాత సమాలోచనల నిమిత్తం న్యూయార్క్‌రావలసిందిగా ఈవారారంభంలో జనరల్ నిమ్మోను సమితి కార్యదర్శి ఉథాంట్ కోరారు.

ఇక్కడికివచ్చిన తర్వాత పత్రికా విలేకరులతోను మాట్లాడరాదని జనరల్ నిమ్మోకు ఉథాంట్ సూచించారు.

కాగా ఇక్కడ పౌర్యవర్గాలు అత్యంత

(మిగతా 2 వ పేజీలో)



1965 ఆగస్టు 28 శనివారం
శ్రీ విశ్వావసునామ సంవత్సర
భాద్రపద శుద్ధ విదియ
విదియ : సా॥ 5.40
ఉత్తర : రా॥ 12.16
వర్జ్యం: సా॥ 9.40 నుంచి 11.07 వరకు

1965 ఆగస్టు 29 ఆదివారం
శ్రీ విశ్వావసునామ సంవత్సర
భాద్రపద శుద్ధ తదియ
తదియ : సా॥ 8.08
హస్త : రా॥ 11.20
వర్జ్యం: ఉ॥ 8.50 నుంచి 10.20 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

ప్రధాని సమాధానం

లోకసభలో ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానానికి ఇదివరకటి వాటికి పట్టిన గతే పట్టింది. తీర్మానానికి అనుకూలంగా 66 ఓట్లు రాగా, ప్రతికూలంగా 318 ఓట్లు వచ్చాయి. పూర్వపు రెండు తీర్మానాలకు వచ్చిన వాటికంటె ఈసారి ఎక్కువ ఓట్లు వచ్చాయనే సంతృప్తి మాత్రమే ప్రతిపక్షాలకు మిగిలింది.

ప్రధాని శ్రీ శాస్త్రి తమ సమాధానంలో పేర్కొన్నట్టు, ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదన లోకసభ ప్రతి సమావేశంలోను ఒక ఆనవాయితీ అయినట్టు తోస్తుంది. దీనివల్ల ప్రతిపక్షాలు సాధించే దేమిటో అర్థం కాదు—తమ బలహీనతను, అనైక్యాన్ని చాటుకోవడం తప్ప. శాస్త్రి మసానీ పేర్కొన్న కారణాలనుబట్టిగాక, ఇతర కారణాలనుబట్టి తీర్మానానికి అనుకూలంగా వోటు చేస్తున్నామని శ్రీ హిరేన్ ముఖర్జీ చెప్పడాన్ని బట్టే ప్రతిపక్షాల అనైక్యాన్ని గ్రహించవచ్చు.

ఆ విశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించడంవల్ల ప్రజలు తమలో అణగి మణగివున్న అసంతృప్తిని తమ ప్రతినిధుల ద్వారా వెల్లడించడానికి, ప్రభుత్వ విధానాలను చర్చించడానికి అవకాశం కలిగిందని శ్రీ మసానీ అన్నారు. ఇదే ఉద్దేశమైతే, దానికోసం అవిశ్వాస తీర్మానం వరకు పోవలసిన అవసరమేమిటో తెలియదు. ప్రతిపక్షాల సభ్యులలో అసంతృప్తి అణగి మణగి వుంటున్నదనడానికి దాఖలా లేదు. ప్రభుత్వ విధానాలను చర్చించే అవకాశాలు వారికి లభించడం లేదనడానికి కూడా వీలు లేదు. అట్టి అవకాశాలు పార్లమెంటు ప్రతి సమావేశంలోను వారికి అనేక విధాలుగా లభ్యమవుతూనే వున్నాయి. వీటిని వారు యథావిధిగా వినియోగించుకుంటూనే వున్నారు. అయినప్పటికి, వీటికి మాటికి అవిశ్వాస తీర్మానాలను ప్రతిపాదించడం సమర్థించదగినది. ముఖ్యంగా దేశం సరిహద్దులలో విపత్కర పరిస్థితులు నెదుర్కొంటున్న తరుణంలో, ప్రభుత్వానికి అన్ని విధాల అండదండ లివ్వడానికి బదులు అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించడం శోచనీయం.

ఏమైనా ప్రధాని శ్రీ శాస్త్రి చర్చలో పాల్గొంటూ, తమ ప్రసంగాన్ని కాశ్మీర్‌లో ఏర్పడిన తీవ్ర స్థితి గురించేకాక, ప్రజాశాంతి విధానాన్ని సమర్థించడానికే కాక, ప్రజాశాంతి విధానాన్ని సమర్థించడానికి కూడా వినియోగించుకున్నారు. ప్రజాశాంతి ఫలితంగా జాతీయాదాయం నూటికి 69 వంతులు పెరిగిందని ఆయన పేర్కొన్నారు. చతుర్థ ప్రణాళిక పెట్టుబడిని 21,500 కోట్ల పరిమితికి విస్తరించడాన్ని సమర్థించడమే కాక, అందుకు కావలసిన వనరులను సేకరించగలమన్న ఆశాభావం కూడా వ్యక్తపరచారు. ఈ మాత్రం పెట్టుబడిలేనిదే మన ఆర్థికాభివృద్ధి స్తంభించిపోవడం, ఇప్పటివరకు సాధించిన ఫలితాలు నిష్ప్రయోజనం కావడం జరుగుతుంది.

మన ఆర్థిక వ్యవస్థకు కీలకమైనది వ్యవసాయరంగం. మన ప్రణాళికల జయాపజయాలు దానిపైనే ఆధారపడివున్నాయి. అందుచేత పరిమితమైన వనరుల దృష్ట్యా మిగతా రంగాల మాటెలా వున్నా వ్యవసాయానికి చేసిన వనరులయినా పులకు తగ్గించబోమని ప్రధాని హామీ ఇవ్వడం ముదావహం. మొత్తంపై ఆయన ప్రసంగంలో చతుర్థ ప్రణాళిక సాధ్యాసాధ్యాలపై వచ్చిన సందేహాలకు, విమర్శలకు సరియైన సమాధానం లభిస్తున్నది.

వివిధ్మా చర్చలు

(1 వ పేజీ తరువాయి)

దౌత్యవర్గాలకు మరింత అవగాహన కలుగడానికి ఈ దర్శ ఉపయోగపడింది.

పాక్ దుండగుల ప్రయత్నాలు విఫలమైనకొద్దీ ఇండియన్‌లు ఎదురుదాడులు జరిపి, ఇంతవరకు అయిదు స్థావరాలను ఆక్రమించుకున్నందున మొత్తం కాశ్మీర్ సమస్య మరొకసారి భద్రతామండలి ముందు పెట్టడానికి పాకిస్తాన్ ప్రయత్నించవచ్చునని ఇక్కడ కొన్ని వర్గాలు ఊహాగానం జరుపుతున్నాయి.

కాశ్మీర్ సమస్యపై ఏదో విధమైన రాయబారాలకు మధ్యవర్తిత్వానికి ప్రస్తుత పరిస్థితిని వినియోగించుకోవడానికి పాకిస్తాన్ ప్రయత్నిస్తున్నది. డాక్టర్ జాన్ రాయబారాన్ని నమిత పరమించడంవల్ల ఇక్కడ పాకిస్తాన్ ప్రతినిధి వర్గం వ్యక్తపరచిన అభిప్రాయాలనుబట్టి ఇది స్పష్టమౌతున్నది.

కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి సమితి కొత్త ప్రతిపాదనలు చేయడానికి తగిన సమయం వచ్చినట్టు పాకిస్తాన్ ప్రతినిధివర్గం భావించింది.

ఏమయినప్పటికీ భద్రతా మండలి ద్వారా ఎట్టి దర్శనయినా తీసుకోవడంలో పాకిస్తాన్ తొర్పుడాలన్న అవకాశం గతంలోవలె ఇప్పుడు ఏ రాజ్యంకూడా కలవరపడడం లేదు.

ఈ సమయంలో బ్రిటన్ తొర్పుడం కలిగించుకునే ఉద్దేశంలేదని బ్రిటన్ ప్రతినిధి స్పష్టం చేశారు. ఉభయులు తీసుకొనగల దర్శలను బలపరచగలమని ఆయన అన్నారు.

అయితే, కామన్వెల్త్ సంబంధాల కార్యాలయానికి చెందిన శ్రీ విలియమ్ హార్డ్ కిందటి వారంలో వాషింగ్టన్ సందర్శించి, శ్రీ డీన్ రస్క్ సమక్షంగా అమెరికా విదేశాంగ శాఖాధికారులతో ఆంగ్లో - అమెరికన్ సంయుక్త ప్రతిపాదనల గురించి చర్చించాడు. ఈ వ్యవహారంలో జోక్యం కలిగించడంవల్ల అమెరికా అప్రతిష్ఠ చూపలేకపోతుందని తెలుస్తున్నది.

పాకిస్తాన్ బహుశా కాశ్మీర్ సమస్యను జనరల్ అసెంబ్లీ ముందు పెట్టవచ్చునన్న ఊహాగానం ఈ వారాంతంలో ఇక్కడ చెలరేగింది.

యుద్ధవిరమణ శ్రేణిని అతిక్రమించి, మరి రెండు స్థావరాలను ఇండియా స్వాధీనం చేసికొనడంవల్ల ఇటి ఊహాగానాలకు తావుందని భావించవచ్చు.

పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ భుట్టో భద్రతామండలి ముందు తమ సమస్యను పెట్టబోమని ప్రకటించినప్పటికీ, తన అభిప్రాయాన్ని కప్పిపుచ్చి డైప్లొమాటిక్ జరపాలన్న వాదాన్ని పునరుద్ధరించే ఉద్దేశంతో భద్రతా మండలిలో కాశ్మీర్ సమస్యను వర్చుకు పెట్టడానికి ప్రయత్నించవచ్చునని కొన్ని వర్గాలు భావిస్తున్నాయి.

ఈ వారాంతంలో ఉభయులపై పాకిస్తాన్ ఒత్తిడి చేసినప్పుడు తమకు విరుద్ధంగా చర్య తీసుకుంటే తాము సమితి నుంచి వైదొలగుతామని గానీ బెదిరించడం ఇక్కడ దౌత్య వర్గాలకు తెలిసిపోయింది. ఈ సమయాన్ని సమితి అధికారులు ప్రవర్తించడంగాని, నిరాకరించడంగాని జరగలేదు.

కొందరు విలేకరులు వ్రాసినదాన్ని సమితిలోని పాకిస్తాన్ ప్రతినిధి శ్రీ అంజద్ అలీ ఈ విషయాన్ని ఖండించారు.

హాంగ్‌కాంగ్, ఆగస్టు 27— చులాయ్ విమానాశ్రయానికి దక్షిణంగా గతవారంలో జరిగిన బోటుటంలో వల్లనందలమంది శత్రు సైనికులు మరణించారని. వీరిలో ఎక్కువమంది అమెరికన్ సైనికులని ఉత్తరవియత్నాం వార్తాసంస్థ మొన్న పేర్కొన్నది.

పెక్కు మెలికలున్నదు కూల్చివేయడంగాని పక్షం కలిగించడంగాని జరిగింది.

పాకిస్తాన్ దుండగుల అమానుష చర్యలు

శ్రీనగర్, ఆగస్టు 27— పాక్ దుండగులు తమ ఉనికి భారతీయ అధికారులకు తెలిసిందని గుర్తించిన తరువాత గ్రామాలలో అనేకగృహాలకు నిప్పుపెట్టడం, అమాయకులయిన గ్రామస్థులను చంపడం, హింసించడం, చిన్న వంతెనలను ధ్వంసంచేయడం, అనేక ప్రాంతాలలో బాంబులు ఉంచడం వంటి కృత్యాలు చేశారు.

ఒక వారం రోజులు క్రితం దుండగుల గుంపు ఒకటి "కంది" అనే గ్రామానికి వచ్చి ఆహారపదార్థాలు ఇవ్వవలసిందిగా గ్రామస్థులను కోరారని, చుట్టుపట్ల రక్షక దళాలు గలవని గ్రామస్థులు చెప్పగా రెండవ మారు ఆహార పదార్థం అడుగకుండా దుండగుల పలాయనం చిత్తగించారని సివిలియన్ అధికార పి. టి. ఐ. విలేకరికి తెలియజేశారు.

దుండగులు పారిపోయేటప్పుడు తమ దుస్తుల్లు వదలిపెట్టి వెళ్ళిపోయారు.

అనేక గ్రామాలలో డబ్బు యిచ్చినా దుండగులకు భోజనం పెట్టడం జరగలేదని ఆ అధికారి తెలియజేశారు.

బారాముల్లా జిల్లాలో పి. టి. ఐ. విలేకరి నిన్న పర్యటించారు.

జిల్లా సరిహద్దు గ్రామాలలో నివసిస్తున్న ప్రజల ద్వారా దుండగులకు సంబంధించిన వార్తలు బారాముల్లా జిల్లాలోని అధికారులకు గత అయిదవ తేదీన తెలియవచ్చాయని విలేకరి వివరిస్తున్నారు.

ఆ సమయంలో గుంపు పల్వారులు, దొక్కాలు గల కొంతమంది నూతన వ్యక్తులను గ్రామస్థులు చూడగానే సివిల్ మిలిటరీ అధికారులకు తెలియజేశారు. దుండగులు ఆయుధాలు ధరించి ఉండడం, సందు సామగ్రికూడా వారితో ఉండడం కొంతమంది గ్రామస్థులు చూశారని బారాముల్లాలోని అధికారులు తెలియజేశారు.

దాదాపు అరువేల మంది దుండగులు యుద్ధవిరమణ శ్రేణిని అతిక్రమించడానికి ప్రయత్నించారని అధికారులు తెలియజేస్తున్నారు.

మొదటి జట్టు దుండగులకు భారతగస్తీదళాలు అడ్డు తగిలినట్లు తెలియగానే చాలామంది దుండగులు నిరుత్సాహ పడడం జరిగింది.

450 మైళ్ళ పొడవుగల యుద్ధ విరమణ శ్రేణిలో రెండువందల మైళ్ళ పొడవు బారాముల్లా జిల్లా గుండా పోయింది.

బారాముల్లావైపు నుంచి పాక్ దుండగుల ప్రవేశం యూనిఫార్మ్ ధరించిన సైనికులకు ప్రవేశించడం జరిగిందని అధికారులు తెలియజేశారు.

దుండగులు లోయలోకి వచ్చిన తరువాత అనేకమంది గ్రామస్థులు వారిని చూశారని, ఆ వివరాలను అధికారులకు తెలియజేశారని తెలుస్తున్నది.

చాల సందర్భాలలో దుండగులు నివసించడంగాని లేదా అడవులలోకి పారిపోవడంగాని జరిగినదని తెలుస్తున్నది.

ఒక గ్రామంలో సంప్రదాయక భవనాన్ని పాకిస్తాన్ దుండగులు దగ్ధం చేశారు. భారత రక్షక దళాలు రంగాలకు వీడ్కోలు పలుకుతూ చిత్తగించారు.

నౌగాం గ్రామప్రక్కన అరు సందల మంది దుండగులను మన సాయుధ దళాలు ఎక్కడ్నుంచి నిరోధించగా నష్టపరచడం జరిగింది.

అనేక ప్రాంతాలలో సాయుధులైన దుండగులకు, మన సైన్యాలకు సంఘర్షణలు జరిగాయి.

పశ్చాంలో మన సైనికులు తీసుకున్న భద్రతా వ్యూహాలను ఛేదించ జేశారు.

దుండగుల సామాగ్రి మోయడానికి ఏర్పాటుచేసికొన్న ఆరుగురు బాలికలను కూడా పట్టుకోవడం జరిగింది.

తమ గమ్యస్థలాన్ని చెప్పకుండా దుండగుల బృందం ఏర్పాటు చేసిన విడిదిలో ఆయుధ సంపత్తి నిల్వచేయడం జరిగింది.

గ్రామీణ వైద్యులకు గౌరవ వేతనం

ఆంధ్ర ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, ఆగస్టు 27— ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధునిక వైద్య సౌకర్యాలు లేకుండా వెయ్యిమంది జనాభా కలిగిన గ్రామాలలో ఆయుర్వేదం, యూనాని, హోమియోపతి వైద్యం చేసే వైద్యులకు మంచుల కొనుక్కొడానికి నెలకు 20 రూపాయల గౌరవ వేతనం కింద నెలకు 30 రూపాయల మందులు చేసింది. ఈ వైద్యుల పేర్లు ఆంధ్ర ఆయుర్వేద బోర్డులోగాని, తెలంగాణా వారి వైద్య బోర్డులోగాని రిజిష్టరు అయి ఉన్నప్పుడే వారి సౌకర్యానికి అర్హులౌతారు.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో ప్రస్తుతం 22 మంది వైద్యులు 1964-65లో ప్రభుత్వ సహాయాన్ని పొందుతున్నారు.

నవి సమితి పరిశీలకుడు జనరల్ బిమ్మోత్ప్రసంగా వివేదించి వుండగా, రాల్ఫ్‌బంచ్‌పై దండెత్తిన వనమితిని ఇండియాలో విమర్శించినట్లు దేరింది. రాల్ఫ్‌బంచ్ రాకపై అనేక కథనాలు, ఊహాగానాలు బయలు దేరాయి. ఏమైనప్పటికీ, అసమానాన్యమైన, ఏమర్చుకు పాత్రం కాగల పరిస్థితులలో ఆయన ఇండియాకు రాకపోవడమే మేలైనది.

—బి

బడుగుదేశాలలో ప్రయివేట్ పెట్టుబడులు

మరింత పెంచాలని పశ్చిమదేశాలకు జాన్సన్ విజ్ఞప్తి

వాషింగ్టన్, ఆగస్టు 27— అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఎక్కువ పెట్టుబడులు పెట్టవలసిందిగా అమెరికా, పశ్చిమదేశాల ప్రయివేట్ పెట్టుబడిదారులకు ప్రెసిడెంట్ జాన్సన్ మొన్న విజ్ఞప్తి చేశాడు.

బడుగుదేశాలకు సహాయంచేయడంలో ప్రయివేట్ పెట్టుబడి ప్రముఖపాత్ర నిర్వహించ గలదని ఆయన అన్నాడు.

1965 66 సంవత్సరానికి దాదాపు 1680 కోట్ల రూపాయల విదేశ సహాయం చేసే బిల్లును కాంగ్రెసు ఆమోదించిన తర్వాత ప్రెసిడెంటు జాన్సన్ పై విజ్ఞప్తి చేశాడు.

అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ డేవిడ్ బెల్ ప్రెసిడెంట్ జాన్సన్‌కు సమర్పించిన నివేదికలో బడుగు దేశాలకు పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం అవసరమని. అదేశాలకు ప్రస్తుతం పశ్చిమ దేశాలు చేస్తున్న సహాయాన్ని మరింత పెంచాలని సూచించారు.

ఇండియన్ బల్బులు, పాదరక్షలకు రష్యాలో గిరాకీ

మాస్కో, ఆగస్టు 27— ఇండియాలో తయారైన నిత్య జీవితావసర వస్తువులకు సోవియట్ యూనియన్‌లో గిరాకీ పెరిగింది. సోవియట్ యూనియన్ అవసరాలను తీర్చే నిమిత్తం ఇండియా ప్రభుత్వ రంగంలో కొన్ని ఫ్యాక్టరీలు నెలకొల్పవలసి వుంటుంది.

పాదరక్షలు, ఆహారధాన్యాలు, కార్పెట్లు, ఎలక్ట్రిక్ బల్బులవంటి వాటికి గిరాకీ బాగా పెరిగింది. వీటి విషయంలో సోవియట్ అవసరాలను ఇండియాలోని ప్రయివేట్ సంస్థలు తీర్చలేకపోవచ్చునని తెలుస్తున్నది.

రెండు దేశాల వరస్పరం మార్పుకొనవలసిన వస్తువుల జాబితాను రెండు దేశాల వాణిజ్యప్రతినిధులు సిద్ధం చేశారు. సోవియట్ యూనియన్ పెక్కు నిత్య జీవితావసర వస్తువులపట్ల అనాసక్తి కనబరచినట్లున్నది.

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య పర్యటన

హైదరాబాద్ ఆగస్టు 27— ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ఈనెల 28 వ తేదీన ఇక్కడ మంచి బయలుదేరి ఐదారు రోజులు ఇండియాలో 28 వ తేదీ పాయంత్రం జరిగే కృష్ణా జిల్లా సాంఘిక సేవా సంస్థల సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

29 వ తేదీన విజయవాడలో శ్రీ శ్రీ నాథ సత్యనారాయణ గోష్ఠి జరిగే సన్మాన సభకు అధ్యక్షత వహిస్తారు. 31 వ తేదీన బందరులో జరిగే ఓటులేని వారి సంఘం సమావేశానికి శ్రీ బ్రహ్మయ్య అధ్యక్షత వహిస్తారు.

శ్రీ బ్రహ్మయ్య సెప్టెంబర్ ఒకటవ తేదీన గుంటూరు వెళ్ళి జిల్లాలో పర్యటించి వివాహ తదనాంతరం శంకుస్థాపన మహోత్సవానికి అధ్యక్షత వహిస్తారు. సెప్టెంబర్ రెండవ తేదీకి హైదరాబాద్ తిరిగివస్తారు.

శ్రీ ఎమ్. ఆర్. అప్పారావు

కార్మిక సాంఘిక శాఖ మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు సెప్టెంబర్ రెండవ తేదీన నాలుగు మంచి కాకినాడ వస్తారు. మరుసటి రోజున తూర్పు గోదావరి జిల్లాలో పురావస్తు పరిశోధనకు సంబంధించిన ఆస్థిపాయక మైన ప్రదేశాలను సందర్శిస్తారు. సెప్టెంబర్ అయిదవ తేదీకి హైదరాబాద్ తిరిగివస్తారు.

పొగాకు ఎగుమతుల పెంపుదల సమస్య

విదేశాలలో ఇరోదిక కృషి అవసరమని కమిటీ సూచన

న్యూఢిల్లీ ఆగస్టు 27— విదేశాలలో తీవ్రంగా కృషిని కొనసాగిస్తే వివిధ రకాలైన భారతీయ పొగాకు ఉత్పత్తుల ఎగుమతులను పెంపొందించడానికి అవకాశం కలదని, వ్యాపారస్థుల సంస్థలు బయలుదేరి పనిచేయడం మంచిదని పార్లమెంటు సంఘం కమిటీ సూచించింది.

పశ్చిమదేశాలు సంప్రదాయ పద్ధతిలో ఆకుపచ్చ పొగాకు కొనుగోలు చేయడం ప్రారంభించినట్లు ఈ కమిటీ పేర్కొన్నది. ఈ కమిటీకి ఛైర్మన్‌గా శ్రీ ఎస్. రంగనాథన్ ఈ కమిటీకి ఛైర్మన్‌గా వున్నారు.

భారతీయ పొగాకు పరిశోధనా సంస్థలో పరిశోధన చేయడానికి కనీసం ఒక శాస్త్రవేత్తను నియమించాలని కమిటీ సూచించింది.

ఆహార విధానానికి వ్యతిరేకంగా ప్రజోద్యమం

సెప్టెంబరు 10 నుంచి నడపడానికి కమ్యూనిస్టుపార్టీ నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 27— దేశంలో ఏర్పడిన తీవ్ర పరిస్థితిని ఆహార కొరతను కేంద్రప్రభుత్వ రాష్ట్ర ప్రభుత్వాలను భారత కమ్యూనిస్టుపార్టీ బాగా తీవ్రంగా విమర్శించాయి.

సెప్టెంబర్ మధ్య తేదీనుంచి 21 వ తేదీ వరకు ప్రభుత్వం తన ఆహార విధానాలను సవరించుకోవలసిందిగా కోరుతూ అఖిలభారత ప్రజాసంఘాలన్నిటిని కార్యక్రమాలనిర్వహించవలసిందిగా పార్టీ బాగా కోరుతుంది.

పాలు, పప్పు తదితరులను ఈ ప్రజా ఉద్యమం నడపడంలో తోడ్పడవలసిందిగా కోరారు.

పరిస్థితిలో నంబరిస్తున్న ప్రమాదాలు దృష్ట్యా ప్రభుత్వం ఆహార కొరతను పరిష్కరించలేక పోతున్నదని పీఠికను తీర్మానంలో పేర్కొన్నారు.

పార్టీ జాతీయ మండలి సమావేశం మొన్న రాత్రితో ముగిసింది.

బెంగాల్, బిహార్, మహారాష్ట్రంలో అధిక ధరలకు విరవనగా ప్రశాంతంగా ప్రదర్శన జరిపిన వారిని అరెస్టు చేయడంపై పీఠ తమ విరవనను తెలియజేస్తూ మరొక తీర్మానం చేశారు.

కాశ్మీర్‌లోని టిత్వాల్ రంగంలో మన సేనలచే మూడు పాకిస్తాన్ స్థావరాల ఆక్రమణ

ఎనిమిది మంది పాక్ సైనికుల మృతి: మరి నల్గురిని బందీలుగా పట్టుకొన్నట్టు వెల్లడి

యుద్ధ విరమణ శ్రేణిని అతిక్రమించడానికి ప్రయత్నించిన కరాచీ దుండగుల నిరోధానికి చర్య

న్యూఢిల్లీ, ఆగస్టు 27— టిత్వాల్ రంగంలోని రెండు కీలకపర్వత ప్రాంతాలలో గల మూడు పాకిస్తాన్ స్థావరాలను భారత సేనలు ఆక్రమించుకున్నాయి.

నిన్న సాయంకాలం ఇక్కడ అధికార ప్రతినిధి ఒకరు ఈ విషయాన్ని వెల్లడిస్తూ, పాకిస్తాన్ స్థావరాలవద్ద జరిగిన సంఘర్షణలలో ఎనిమిదిమంది పాకిస్తాన్ సైనికులు మరణించారని, నల్గురు బందీలుగా పట్టుబడ్డారని ప్రకటించారు.

టిత్వాల్ రంగంలో మొన్న పాకిస్తాన్ సేనలు కాల్పులు జరిపాయని, ఇండియా సైనిక దళాలు ఎదురు కాల్పులు జరిపాయని అయన తెలిపారు.

పాకిస్తాన్ సేనలు పొరపాటువల్ల తమ సొంత స్థావరాలలోని రెండింటిపై కాల్పులు జరిపాయని, అని భారీ ఎత్తున జరిగాయని శ్రీనగర్‌లో అధికార వర్గాలు తెలియజేశాయి.

పాక్ దుండగుల ఏర్పాటుకై చర్యలు తీసుకుంటున్న వందర్భంలో మన భద్రతా దళాలు మొన్నరాత్రి పాయుధులైన పాక్ దుండగులముఠాపై జరిపిన కాల్పులు జరిపాయని, శ్రీనగర్‌లో అధికార వర్గాలు తెలియజేశాయి.

పాక్ దుండగుల ఏర్పాటుకై చర్యలు తీసుకుంటున్న వందర్భంలో మన భద్రతా దళాలు మొన్నరాత్రి పాయుధులైన పాక్ దుండగులముఠాపై జరిపిన కాల్పులు జరిపాయని, అని భారీ ఎత్తున జరిగాయని

ఇండియా, చైనాల సరిహద్దుల ప్రసక్తి లేకుండా మ్యాపులు

—కొత్త రష్యన్ అట్లాస్‌లో ప్రచురణ

మాస్కో, ఆగస్టు 27—

రష్యా వారు ఇటీవల ప్రచురించిన మ్యాపులలో ఇండియాను, మధ్య, దక్షిణ ఇండియాగాను, చైనాను, తూర్పు చైనా గాను పరిమితం చేసి చూపించారు.

కేరళలో పికెటింగ్

1150 మంది అతివాద కమ్యూనిస్టుల చే

తిరువనంతపురం, ఆగస్టు 26 — కేరళలోని వివిధ ప్రాంతాలలో ప్రభుత్వ కార్యాలయాల ముందు నేడు సుమారు 1150 మంది అతివాద కమ్యూనిస్టు కార్యకర్తలు పికెటింగ్ జరిపారు. తిరువనంతపురంలోని రాష్ట్ర ప్రభుత్వ సెక్రటేరియట్ కార్యాలయం ముందు కూడా పికెటింగ్ జరిగింది.

కమ్యూనిస్టు పార్టీ డిటెన్యూలను విడుదల చేయాలని లేదా వారిపై న్యాయవిచారణ జరపాలని కోరతూ రాష్ట్రమంతటా పికెటింగ్ ఉద్యమం ప్రారంభమైనది.

నేడు పోలీసులు 970మంది కార్యకర్తలను కొంగి దాడు. మిగతావారు అపీసుల ముందుగానే సాయంత్రంఅయిదుగంటలకు తిరిగి వెళ్ళిపోయారు. అరెస్టుచేసినవారిలో 700 మందిని కోర్టులో హాజరుపరచగా వారికి జైలుశిక్షలు పడడం గాని, రిమాండ్‌లో వుంచడం గాని జరిగింది.

వియ్యూరు, కన్నూర్ సెంట్రల్ జైళ్ళలో వున్న అతివాద కమ్యూనిస్టు డిటెన్యూలలో సరి పదిహేనుమంది నేడు నిరాహార దీక్ష ప్రారంభించడంలో మొత్తం రాష్ట్రంలో నిరశనదీక్ష జరుపుతున్న డిటెన్యూల సంఖ్య 99 వరకు పెరిగింది. వీరిలో సుమారు 50 మంది డిటెన్యూలు గత ఆరురోజులుగా నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు.

శ్రీ గోపాలన్ ఆరోగ్యపరిస్థితి

గత ఆరు రోజులుగా నిరాహారదీక్ష కొనసాగిస్తున్న అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ గడచిన రాత్రి కాళ్ళు తీవ్రమైన మైకపు మీద విశ్రాంతిగానే విశ్రమించినట్లు వైద్యుడు అధికార ప్రకటన వెలువడింది

శ్రీ గోపాలన్ తిరువనంతపురం మెడికల్ కాలేజి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

కాంట్రాక్ట్ విమానాశ్రయంలో కేటు దొంగతనాలు పెరిగిపోతున్నవని ఆగస్టు 24వ తేదీన ఇండియన్ ఎయిర్ లైన్స్ కార్పొరేషన్ అధికారి తెలియజేశారు.

అ విధంగా ప్రచురించడంవల్ల ఇండియా, చైనా మ్యాపులు రెండింటిలోను ఉభయ దేశాల సామాన్య సరిహద్దును చూడడం జరుగలేదు.

పరిమితం చేసిన ఈ మ్యాపులను అనియా కార్యాలకు పంపించినవి అట్లాసులో ప్రచురించారు. సోవియెట్ రాజకీయ వారపత్రిక "న్యూటైమ్స్"కు అనుబంధంగా ప్రచురించారు. దీనిని ఏడు యూరోపియన్ భాషలలో ముద్రించారు.

చైనా ఇండియా సరిహద్దుకు చెందిన వివాదాన్ని తొలగించడానికి ఈ విధంగా జరిగిందని పరిశీలకులు భావిస్తున్నారు.

న్యూటైమ్స్ అట్లాసులో కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితమైనవి ఇండియా, చైనా దేశాలు. మిగిలిన అన్ని దేశాల పటములను పూర్తిగా ముద్రించారు.

భారతదేశ పటంలో ఉత్తరాన నాంగర్‌ను, తూర్పున గౌహతిని భారతదేశపటంలో చేరు చూపించారు.

ఈ పటంలో కాశ్మీర్‌లోని ఏ ప్రాంతాన్ని విడచూపలేదు. పాకిస్తాన్ పటంలో పాకిస్తాన్ సరిహద్దులలో కాశ్మీర్ లేదు.

పాకిస్తాన్‌ను ఇస్లాం రిపబ్లిక్‌గావర్ణించారు భారతదేశానికిచెందిన భూభాగం నుంచి ఆనిర్వచించినదిగా పేర్కొన్నారు.

నేపాల్ పటాలలో తూర్పు ప్రాంతంలో గల "నాగ్"ను నిక్కింగా వర్ణించారు.

ప్రతి మ్యాపుకు సంబంధించిన వంక్షిప్త వివరణ పేర్కొన్నారు. జనాభా, పెద్దనగరాలు పారిశ్రామిక, వ్యవసాయ ప్రాంతాలు ప్రభుత్వ స్వరూపం వీరు వివరించారు.

రాష్ట్రానికి మూడున్నర లక్షల టన్నుల ఎరువులు

రానున్న మూడు మాసాలలో సరఫరా

హైదరాబాద్, ఆగస్టు27—

ఆంధ్ర ప్రదేశ్‌కు రాబోయే మూడు నెలల కాలంలో మూడున్నర లక్షల టన్నుల ఎరువు

(మిగతాది 8 వ కాలంలో)

ప్రెస్ కౌన్సిల్‌కు విశేషాధికారాలు

రాజ్యసభలో శ్రీ పి. ఆర్. పట్టాభిరామన్ సమర్థన

న్యూఢిల్లీ, ఆగస్టు 27— రాజ్యసభలో ప్రెస్ కౌన్సిల్ బిల్లుపై జరిగిన చర్చకు కేంద్ర సమాచార, ప్రసారశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ పి. ఆర్. పట్టాభిరామన్ జవాబు మూడ్రతలు రచయితలే కౌన్సిల్‌లో మెజారిటీ సభ్యులుగా ఉండగలరన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కౌన్సిల్ అధ్యక్షుడు నియమిస్తారు.

సివిల్ ప్రొసీజర్‌కోడ్ క్రింద కౌన్సిల్‌కు సక్రమించే అధికారాలను శ్రీ పట్టాభిరామన్ సమర్థించారు. కౌన్సిల్‌కు సాక్షులను పిలిచి విచారణ జరిపే అధికారం ఉండాలని. అలాలేకపోతే అసి వనిచేయదనే కష్టమౌతుందన్నారు. కౌన్సిల్ నిర్ణయంపై సుప్రీంకోర్టుకు అప్పీలు చేయవచ్చు.

ఒక పత్రిక విధానానికి, ఆ పత్రికకు అడ్వర్టయిజ్‌మెంట్ల విత్వడానికి ఏమీ సంబంధం లేదని, ఇది ఆ పత్రిక అమ్మకంపై ఆధారపడి ఉంటుందని మంత్రి అన్నారు.

పత్రికల స్వేచ్ఛను కాపాడడం, పత్రికా రచన ప్రమాణాలను అభివృద్ధి పరచడం కౌన్సిల్ ముఖ్యోద్దేశాలన్నారు.

స్వతంత్ర పత్రికలన్నా చట్టబద్ధ సంస్థ హెచ్చు ప్రయోజనకారి కాగలదన్నారు.

కాను ప్రతిపాదించిన సవరణపై శ్రీ టూపేషగుప్త మాట్లాడుతూ, పత్రికా రచయితల విశ్వాసాన్ని చూరగొన్న వ్యక్తులతో కౌన్సిల్‌లో సభ్యత్వమివ్వాలన్నారు.

కంపెనీల చట్టం రెండవ సవరణ బిల్లు లోకసభచే ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 26—

కంపెనీల నిర్వహణలో అవకతవకలను నిర్మూలించడానికి వినియన్ బోస్ కమిషన్, దస్తూరి — శాస్త్రి కమిటీలు చేసిన సిఫారసులను అమలు జరపడానికి వుద్దేశించిన కంపెనీల రెండవ సవరణ బిల్లును లోకసభ నేడు ఆమోదించింది.

ఈ బిల్లు ఆమోదించబడడానికి ముందు కొన్ని సవరణలు చేశారు.

కంపెనీ డైరెక్టర్ల వయోపరిమితికి సంబంధించిన అంశాన్ని తొలగించాలని శ్రీ పి. డి. హుమాయిం (కాంగ్రెస్) సవరణ ప్రతిపాదించారు. కంపెనీ డైరెక్టర్ల వయోపరిమితి 75 సంవత్సరాలకు మించరాదని బిల్లులో పేర్కొనబడింది. ఈ పరిమితిని అనేక మంది సభ్యులు వ్యతిరేకించిన మీదట. ఈ అంశాన్ని వుంచవలెనా లేక తీసివేయవలెనా అన్న విషయమై విర్యయాన్ని సభవారికే విడిచిపెడుతున్నానని బిల్లును ప్రతిపాదించిన ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి చెప్పారు.

జ్ఞాంతు షేర్లకు సంబంధించిన విషయాలు (ఆర్ 13 వ క్లాజులో) శ్రీ కె. సి. పంత్ (కాంగ్రెస్) సవరణ ప్రతిపాదించారు.

శ్రీ పంత్, శ్రీ ఎన్. దండేకర్ (స్వతంత్ర పార్టీ) అ ప్రతిపాదించిన కొన్ని స్వల్పమైన సవరణలను కూడా సభవారు ఆమోదించారు.

కొన్ని సందర్భాలలో కంపెనీల కాన్సు ఎక్కౌంట్లను ఆడిట్ చేయాలని ఉత్తర్వులిచ్చే అధికారం ప్రభుత్వానికి ప్రతిపాదనగా ఈ బిల్లు ద్వారా సంక్రమించింది. దీనికి సంబంధించిన అంశంలో పెద్ద మార్పులు చేయడానికి ఆర్థిక మంత్రి అంగీకరించలేదు.

ప్రభుత్వాని కిచ్చిన పై అధికారం కంపెనీల అభివృద్ధిని అటంక పరచడానికి తోర్పడే విధంగా వున్నదని శ్రీ దండేకర్ (స్వతంత్ర పార్టీ) చెప్పారు.

రైతుల సమస్యలు

(1 వ పేజీ తరువాయి)

రెండు సంవత్సరాల క్రితం ఉప్పుపేరుకు రెండు, ఇతరత్రా వినియోగానికి మరొక రెండు రవ్వన్ డ్రెడ్జెర్ల కొనుగోలుకు సంకల్పించామని విదేశ మారక ద్రవ్యం కొరత దృష్ట్యా ఇంకా రాలేదని శ్రీ సుబ్బారావు వివరించారు.

కాల్వలలో మరింతగా నీరు సప్లయికి వచ్చిన సూచనలను గురించి శ్రీ సుబ్బారావు వివరిస్తూ, వగలు వర్షపాతం 16 అంగుళాల మేరకువున్న పక్షంలో కృష్ణాడెల్టాలో ప్రస్తుతం సాగు అవుతున్న 12 లక్షల ఎకరాలకు నీటిని ఉత్పుడిసిన్ 48వ్ రోజులలోనే ప్రాపిపాడికపై సప్లయి చేయడం సాధ్యపడగలదని అన్నారు. అలాగే కృష్ణా డెల్టామీద 5.80 లక్షల ఎకరాల సాగుకు ఉద్దేశించారు.

కృష్ణా బరాజ్ నిర్మాణం అనుపరించి కాల్వల మరమత్తు, అధికంగా నీరు సప్లయికి దర్యాప్తు గైకొన్నట్లు ఆయన వివరించారు. కృష్ణా కాల్వలలో అదనంగా రెండు అడుగుల నీటిమట్టం పెంచవచ్చునని, అంతేగాక కాల్వను వెడల్పు చేయడం ఉచితమయిన మార్గం కాదని అన్నారు.

కొత్తకాల్వ నిర్మాణానికి సూచన

కృష్ణాబిల్లాలోని డెల్టాకు నీరుసప్లయిచేయు మెయిన్ కాల్వలు మేటవేయడంవల్ల నీటిని అదనంగా సప్లయిచేయడానికి, పెరిగిన ఆయకట్టుకు నీటిని సకాలంలో అందజేయడానికి నీటిగా కొత్తగా కాల్వను నిర్మించి, దానిని విజయవాడకు వెడలగా తీసుకువెళ్ళ క్రింది భాగంలో ఇతర కాల్వలలో కలవడం ఒక్కటే పరిష్కారమార్గం అని శ్రీ కందుల ఓబుల్ రెడ్డి సూచించారు. అయితే ఈ ప్రతిపాదన న్యాయ ప్రయోజనతో కూడినదని డిప్యూటీ చీఫ్ ఇంజినీర్ అన్నారు. అవగాన సాధ్యం కాదనే అభిప్రాయాన్ని శ్రీ కాకాని వెంకటరత్నం వెల్లడించారు. కొత్త కాల్వను గొల్లపూడి ప్రాంతం నుంచి మన్నవరకు మీకుగా తీసుకెళ్ళి గుణదల పమీపంలో కలపాలని శ్రీ ఎం. వి. కృష్ణారావు అన్నారు.

మిత్రా కమిటీ వివేదిక

కృష్ణాబిల్లాలో ముడుగుపాటుకల పశుపాయల అభివృద్ధిని గురించి వచ్చిన సూచనలను శ్రీ ఎన్. సుబ్బారావు ప్రస్తావించి ముడుగు కాల్వల బాగుచేతను రైతులవ్యయంగా స్వీకరించడం మంచిదని, ఇందుకు ఆ కాలువలు సముద్రంగా ప్రవహిస్తాయని అన్నారు. ముడుగు కాల్వలను తొలగిస్తే ఏర్పాటుచేసిన రీతిలో నీరు లేదని. అందుకు అక్రమ అక్రమణలు కారణమని వారిని తొలగించడం పెద్ద సమస్యగా వున్నదని అన్నారు.

మిత్రా కమిటీవారు ఈ నెలాఖరుకు హైదరాబాద్ వస్తున్నారని, వచ్చేనెల మొదటి వారం నుంచి ముడుగు పాడుదల పథకాలపై తమ వివేదిక రచన ప్రారంభిస్తారని డిప్యూటీ చీఫ్ ఇంజినీర్ శ్రీ సుబ్బారావు వెల్లడించారు.

శ్రీ తిమ్మారెడ్డి ప్రసంగం

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఏ. తిమ్మారెడ్డి మాట్లాడుతూ, దేశరక్షణకు వ్యవసాయరంగంలో అధికోత్పత్తి అనివార్యమని అన్నారు.

రైతులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిష్కరించిన పక్షంలో ఆంధ్రదేశం భారతదేశానికి అవసరమైన ఆహార ధాన్యాలను ఉత్పత్తిచేయగల శక్తిస్తోమత వున్నదనే విషయం నిస్సందేహం అని అన్నారు.

నీటి పారుదల పథకాలను, షుగర్ ఫ్యాక్టరీల విదులలోపల పద్ధతిలో వినియోగంలోకి తీసుకురావాలని అయన సూచించారు.

ఈ పరిస్థితి రైతు సమస్యలను ప్రభుత్వం దృష్టిలోపెట్టుకొని పరిష్కరించడానికి కృషి చేయుచున్నదని అయన అన్నారు.

జెమినీ-5 రోదసీనౌక

యాత్ర ఏడవరోజున ముగిసే అవకాశం

హేస్టన్, ఆగస్టు 27—

జెమినీ-5 రోదసీ నౌక తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నది. అది తన యాత్రను ప్రారంభించి నిన్నటికి ఆరురోజులయింది. అనుకున్న దానికంటె ఒకరోజు ముందుగా అది ప్రయాణాన్ని ముగించవచ్చునని భావిస్తున్నారు.

వ్లయిట్ డైరెక్టర్ శ్రీనిస్టర్ క్రాఫ్ట్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, అమెరికన్ రోదసీ యాత్రికులు గార్డన్ కూపర్, చార్లెస్ క్రానన్‌లు తమ నౌక ఇంధనం విభాగంలో ఏర్పడిన సమస్యల కారణంగా ఏడురోజుల పూర్తి తమ యాత్రను ముగించవచ్చునని చెప్పారు.

అయితే, అనుకున్న ప్రకారం ఎనిమిది రోజులపాటు రోదసీయాత్ర నిర్వహించడానికి ఇప్పటికీ అవకాశాలున్నట్లు తాను భావిస్తున్నానని అయన చెప్పారు.

వీరు రోజుల తర్వాత యాత్రను ముగించడం లేదా అన్న సమస్యపై శనివారం సదయం నిర్ణయాన్ని తీసికొంటారట. వ్లయిట్ కంట్రోల్స్ బృందం నాయకుడు జాన్ హోడ్జే ఈ సమస్యపై నిర్ణయాన్ని తీసికొంటారు.

ఎనిమిది రోజుల యాత్రను విజయవంతం చేయడానికి తాము కాయశక్తులా కృషి చేస్తున్నామని తాము కృతకృత్యులం కాగలమని నిశ్చయిస్తున్నామని శ్రీ క్రాఫ్ట్ అన్నారు.

ఎనిమిది రోజుల రోదసీ యాత్రను నిర్వహించడం ఈ ప్రయోగం ప్రధాన ఉద్దేశమని అయన అన్నారు.

ఈ సంవత్సరం ఆరవన 14 రోజుల రోదసీ యాత్రను నిర్వహించడానికి ప్రయోగాన్ని జరపవలసివచ్చిన అందుకు ఈ ప్రయోగం ద్వారా గడించే అనుభవం ఎంతగానో ఉపయోగపడగలదని మానవుని చంద్రమండల యాత్రను విజయవంతం చేయడానికి కూడా ఇది తోడ్పడగలదని అయన తెలిపారు.

"కాశ్మీర్ సమస్యపై ఓర్మి వహించాలి"

ఇండియా, పాకిస్తాన్‌లకు బ్రిటన్ విజ్ఞప్తి

లండన్, ఆగస్టు 26—కాశ్మీర్ పరిస్థితిపై బ్రిటిష్ ప్రభుత్వం అందోళన వెలిబుచ్చుతూ ఇండియా, పాకిస్తాన్‌లు సమస్యలపై చర్చలు జరపడానికి సిద్ధపడి వేచిందని కామన్వెల్త్ వ్యవహారాల శాఖ కార్యాలయం ప్రకటించి ఒకరు వేదిక్కడ చెప్పారు.

ఈ ప్రకటిని ఒక ప్రకటనచేస్తూ, కామన్వెల్త్ శాఖ మంత్రి శ్రీ అర్థర్ బాట్సే గత మంగళవారంనాడు భారత హైకమిషనర్‌ను, వేరు పాకిస్తాన్ హైకమిషనర్‌ను కలుసుకొని కాశ్మీర్ పరిస్థితి పై చర్చించారని తెలిపాడు.

బహిర్యాశ్యమితి ప్రధాన కార్యదర్శి కాశ్మీర్ విషయంలో కృషిచేస్తున్నందుకు బ్రిటన్ హర్షిస్తున్నదని, అయనతో ఇండియా, పాకిస్తాన్‌లు సహకరించగలవని బ్రిటిష్ ప్రభుత్వం ఆశిస్తున్న దన్నారు.

శ్రీ ఖుద్దూస్ ప్రకటన

విజయవాడ, ఆగస్టు 26— తన పదవీకాలపరిధిలో కాంగ్రెస్ వంచనకు బహిష్కరిస్తూ నిటీ కాంగ్రెస్ తీర్మానించినట్లు వెలువడిన వార్తలపట్ల మున్సిపల్ చైర్మన్ శ్రీ ఖుద్దూస్ తన విస్మయాన్ని ప్రకటించి అసలు ఇటువంటి తీర్మానాన్ని పనే అధికారం నిటీ కాంగ్రెస్‌కు లేదని అభిప్రాయపడ్డారు.

ఈ తీర్మానం చెల్లదని, చట్టవిరుద్ధమని, తనపై క్రమశిక్షణ చర్యలు తీసుకొనే అధికారం వారికిలేదని శ్రీ ఖుద్దూస్ పేర్కొన్నారు.

మున్సిపల్ కాంగ్రెసుపార్టీ కార్యదర్శి ఎ. సి. సి. సి. సి. కి పంపిన మెమొరాండమ్‌ను పురస్కరించుకొని, ఈ వ్యవహారంపై విచారణ జరిపి వివరిక పంపవలసిందిగా ఎ. సి. సి. సి. తమను కోరినట్లు శ్రీ జి. ఎస్. రాజు తమకు 12 వ తేదీన ఒక లేఖద్వారా తమకు తెలియజేశారని, దానిపై అయనకు సమాధానం వ్రాస్తూ ఎ. సి. సి. సి. కి లేఖ వ్రతిని, మెమొరాండం ప్రతిని తమకు పంపమని తాను కోరానని శ్రీ ఖుద్దూస్ తన ప్రకటనలో వివరించారు. ఈ లేఖను తనకు జవాబు రాలేదని, ఈ అలోచనలను తన సంతాయిని స్వీకరించకుండా నిటీ కాంగ్రెస్ ఈ సమస్యను పరిశీలించజాలదని అయన పేర్కొన్నారు.

మెమొరాండమ్‌పై తన వ్యాఖ్యలను పంపమని ఎ.సి.సి కోరినట్లు మాత్రమే శ్రీ జి. ఎస్. రాజు జూలై 10 వ తేదీ లేఖలో తెలిపారని, ఈ దృష్ట్యా నిటీ కాంగ్రెస్ నేడు చేసిన తీర్మానం చెల్లనేరదని శ్రీ ఖుద్దూస్ వివరించారు.

ఫైనాన్స్ కమిషన్ సిఫార్సులు: రాష్ట్రప్రభుత్వం పరిశీలన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 27—

ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి నాల్గవ ఫైనాన్స్ కమిషన్ చేసిన సిఫార్సుల వివరాలు రాష్ట్రప్రభుత్వానికి చేరినట్లు అధికారికంగా తెలుస్తున్నది.

శ్రీ ఏ. సి. కాజమన్నార్ అధ్యక్షుడుగా నియమించబడిన ఈ కమిషన్ తన నివేదికను అగస్టు 13 వ తేదీన రాష్ట్రపతికి సమర్పించింది. ఈ సిఫార్సులను కేంద్రప్రభుత్వం పరిశీలిస్తున్నది.

ప్రస్తుతంఉన్న సహాయ గ్రాంట్లవల్లకన్నా దానికంటె ఎక్కువ మొత్తం రాష్ట్రానికివచ్చేటట్టు చూడాలని రాష్ట్ర ప్రభుత్వం ఫైనాన్స్ కమిషన్‌కు సూచించింది. ఆదిగాక విద్య, కమ్యూనికేషన్లు, పెద్దకాలువలు, తరగతులు, తెగల సంక్షేమం, సంస్థాగతీకరణ వంటి రంగాలలో రాష్ట్రం ప్రత్యేకావసరాలను తీర్చడానికిగాను ప్రత్యేక గ్రాంట్లను రాష్ట్రానికి సిఫార్సు చేయవలసిందనికూడా రాష్ట్ర ప్రభుత్వంపై నాల్గవ కమిషన్‌ను కోరిన విషయం పాఠకులకు విదితమే.

ఆదాయం పన్నుల పరిమాణకమ్యే అన్నపు మినహాయించి మిగిలిన మొత్తాన్ని పూర్తిగా రాష్ట్రాలకు కేటాయించడం జరగాలని, కేంద్ర ఎక్సైజు పన్నులలో రాష్ట్రం వాటాను 20 శాతం నుంచి 50 శాతానికి పెంచాలని, కొన్ని వస్తువులపై అమ్మకంపన్నును రద్దుచేసి ఎక్సైజు పన్నులను విధించడం జరుగుతున్నందువల్ల రాష్ట్రానికి వచ్చే నష్టాన్ని పూర్తిగా జరగాలని కూడా రాష్ట్రప్రభుత్వం సూచించింది.

(2 వ కాలం తరువాయి)

లను సరఫరాచేస్తారని నేదిక్కడ అధికార వర్గాల ద్వారా తెలియవచ్చింది.

జూలై మాసాంతంవరకు 82 వేల టన్నుల ఎరువులను మన రాష్ట్రానికి సరఫరా చేయడం జరిగింది. ఇదేలే నుంచి 50 వేల టన్నుల ఎరువులు కూడా మన రాష్ట్రానికి అందుబాటులోకి వచ్చే మూడు నెలలలోగా వచ్చే ఎరువులతో కలిసి మొత్తం 6,20 లక్షల టన్నుల ఎరువులను మన రాష్ట్రానికి సరఫరా చేయడం జరిగింది. గత ఏడాది సుమారు అరు లక్షల టన్నుల ఎరువులను మన రాష్ట్రానికి సరఫరా చేశారు.

ఎరువుల సరఫరా రైతుల అవసరాలకు తగినంతగా లేకపోయినప్పటికి, అదనంగా వచ్చే ఈ మూడున్నర లక్షల టన్నుల ఎరువులతో రాష్ట్రంలో ఎరువుల పరిస్థితి కొద్దిగా మెరుగవుతుందని అక్కడ భావిస్తున్నారు.

ప్రెస్ కౌన్సిల్ బిల్లుకు రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, ఆగస్టు 26—పత్రికా స్వాతంత్ర్యాన్ని పరిరక్షించే లక్ష్యంతోను, ఇండియాలో జరుగుతున్న పత్రికల ప్రమాణాలను మెరుగుపరచే ఉద్దేశంతోను ప్రెస్ కౌన్సిల్ ఏర్పాటు చేయడానికి నీడుకలిగించే బిల్లును రాజ్యసభ నేడు ఆమోదించింది.

ఈ బిల్లును కేంద్రరేడియో సమాచారశాఖ ఉపమంత్రి శ్రీ పి. ఆర్. పట్టాభిరామన్ ప్రవేశపెట్టారు. ఈ బిల్లుపై వచ్చిన సవరణలను సభవారు ఆమోదించారు.

పత్రికా స్వాతంత్ర్యానికి అడ్డు వచ్చే ఏ వ్యక్తి గాని లేక అసంస్థగాను, లేదా ప్రభుత్వం గాని తీర్మానం చేసుకున్న సందర్భాలలో తట్టి ఏర్పాటులపై ప్రెస్ కౌన్సిల్ విచారణ జరపవచ్చును.

జర్నలిస్టు వృత్తిలో వున్న వారిలో దౌర్జన్యం, పాంపు సేవాదృక్పథం పెంపొందేటట్టు వారిని ప్రోత్సహించాలని శ్రీ ఎ. ఆర్. వాడియా ప్రకటించిన సవరణ తీర్మానాన్ని కూడా సభవారు ఆమోదించారు.

ఈ బిల్లు మూడవపఠనం సందర్భంగా అన్ని పక్షాలకు చెందిన సభ్యులు ఈ బిల్లు చరిత్రాత్మకమైనదని, కేంద్రమంత్రులు శ్రీమతి ఇందిరాగాంధీకి, ఉపమంత్రి శ్రీ పట్టాభిరామన్‌కు అభినందనలు తెలిపారు.

దస్తూర్ కంపెనీ నిర్వహణ ప్రతిపాదన

ప్రభుత్వం విరమించుకుంటుంది

శ్రీ సంజీవరెడ్డి వెల్లడి

న్యూఢిల్లీ, ఆగస్టు 26— పరిశ్రమల శాఖ పరిధిలోనున్న మెసర్స్ దస్తూర్ అండ్ కంపెనీ అనే ప్రయివేటు సంస్థను దేశమానే ప్రతిపాదన ప్రభుత్వం విరమించినదని పేర్కొ రాష్ట్రపతి లోక్‌సభలో గమనించి, ఉక్కు శాఖమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి తెలియజేశారు.

ప్రభుత్వరంగంలో సంస్థగా తీసుకోవడానికి దస్తూర్ అండ్ కంపెనీవారు తమ అభ్యర్థన సూచించారని శ్రీ బాబూరావు ఎం. చీనికి మంత్రి తెలియజేశారు.

సైనికులకు అప్రమత్తత

పాక్ దుశ్చర్యల నెదుర్కొనడానికి సదా సిద్ధంగా వుండాలని రాష్ట్రపతి ఉద్బోధ

స్వాతంత్ర్య, ప్రాదేశిక సమగ్రతల రక్షణకు ఎంతటి మూల్యమైనా చెల్లించగలమని చావన్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఆగస్టు 26—

పాకిస్తాన్ ఎంతగా కవ్వించినప్పటికీ ఇంతవరకు మనం ప్రత్యక్ష పోరాటాన్ని నివారించుకొనగలిగినా, ఇక మీదట ఎటువంటి చిక్కులు వచ్చినా విదుర్కొనడానికి సన్నద్ధంగా ఉండాలని రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్, దేశ స్వాతంత్ర్య, సమగ్రతల పరిరక్షణకు ఎంతటి మూల్యమైనా చెల్లించడానికి వెనుదీయబోమని రక్షణ మంత్రి చావన్ నేడు కాశ్మీర్‌లోని భారత సైనికులకు ఇచ్చిన సందేశాలలో ఉద్ఘాటించారు.

అత్యధిక పరిస్థితిలో కాశ్మీర్ ప్రజలు, పరుక్షం ప్రదర్శిస్తున్న ధైర్యాన్ని లాల్బహదూర్ శాస్త్రి ప్రశంసించారని తాను శ్రీనగర్ వచ్చానని, ఎన్నో ప్రశ్నలు, ఆకర్షణలు కలిగిస్తున్నవాటిని ఇంచించి ప్రజలు ఒకే త్రాటిపై నిలిచి శత్రువును ఎదుర్కొనడం తనకు పంపోసాన్ని కలిగిస్తున్నదని రాష్ట్రపతి అన్నారు.

తన ఉత్తమ సంప్రదాయానికి అనుగుణంగా మన సైనికులు ప్రవర్తించినందుకు వారిని అభినందిస్తున్నామని, గతంలోలే ప్రశాంత నీయమైన చరిత్రను సృష్టించిన మన సైన్యం ఇక్కడ మరోసారి ఆ విషయాన్ని ఋజువు పరచిందని రాష్ట్రపతి పేర్కొన్నారు.

దాడిని విజ్ఞాపించాలంటే మనమే ఎదురుదాడికి దిగవలసిన కొన్ని సందర్భాలు ఉంటాయని. దీనికి కూడా మన సైనికులు సిద్ధంగా వున్నారని, ఏ సమయంలో ఎటువంటి దాడి జరిగినా ఎదుర్కొనడానికి మనం సంసిద్ధంగా ఉండాలని రాష్ట్రపతి ఉద్బోధించారు.

"వీరలోగ్యమంధర" అంటే వీరులకే ఈ ధరణి లభిస్తుంది. మన దేశ ప్రాదేశిక సమగ్రతను కాశ్మీర్ ప్రాదేశిక సమగ్రతను, కాపాడవలసిన బాధ్యత సాహసవంతులైన ప్రజలపై ఉన్నది:"

భారత దేశం ప్రజాస్వామ్య దేశం. మీరు మేము ఎక్కడఉన్నా మన ప్రజలచేతనే, మనం ఎన్నుకున్న ప్రతినిధులచేతనే పాలింపబడతామా" అని రాష్ట్రపతి పేర్కొన్నారు.

మనదేశం ఆర్థికవ్యవస్థ అభివృద్ధి చెందుతున్నదని, మన మత, విశ్వాసాలు ఏవైనా వాటన్నింటికి రక్షణ అలించగలదని రాష్ట్రపతి హామీ విచ్చారు.

ఈ దేశానికి ప్రజాస్వామ్యం ప్రయోజనకరమైనదని రుజువైనదని, దేశంలో అన్ని ప్రాంతాలకు ఈ సత్యం వర్తిస్తుందని, దూరదృష్టితో ఆలోచించేవారెవరైనా ప్రజాస్వామ్యపు విశిష్టత అవగాహన కాగలదని రాష్ట్రపతి అన్నారు.

చావన్ ఉద్బోధ

ఎంతటి మూల్యం అవసరమైనా చెల్లించి స్వాతంత్ర్యాన్ని, ప్రాదేశిక సమగ్రతను కాపాడుకొనవలసిందే భారతదేశం సంసిద్ధమై ఉన్నదని రక్షణమంత్రి శ్రీ చావన్ నేడు సాయుధ దళాలకు ఇచ్చిన సందేశంలో పునరుద్ఘాటించారు.

యుద్ధ విరమణ రేఖను ఉల్లంఘించిన కుండగులను పూర్తిగా ఏరివేయగలమని, అవసరమైతే ఈ రేఖను ఆధిగమించయినా కుండగుల స్థావరాలను నిర్మూలించగలమని, మనం ఈ నిర్ణయాన్ని అవసరంలో అమ్మడే చూపుతాం జరిగిందని శ్రీ బాబూ పేర్కొన్నారు.

శ్రీ చావన్ నేడు శ్రీనగర్‌లో మన సైనికులను సమీక్షించి ప్రసంగిస్తూ మన అపీసర్లను, జవాన్లను కలుసుకొనడానికి రాష్ట్రపతితో శ్రీనగర్ వచ్చానని, ఇప్పటికి సైనికి దళాలవారిని కలుసుకొని వారితో మాట్లాడే అవకాశం కలగడం తనకు సంతోషం కల్గించిందని అన్నారు.

మన సైనికుల నైతిక స్థాయి అత్యున్నత స్థాయిలో ఉండడం వారిలో ధైర్యస్థైర్యాలు పెల్లుబుకుతూ ఉండడం తన కెంతో ఆనందాన్ని కల్గించింది. క్లిష్ట సమయంలో, క్లిష్ట పరిస్థితులలో సాటిలేని పరాక్రమాన్ని చూపిన సైనికుల వంతరిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నానని శ్రీ చావన్ [illegible] కాశ్మీర్‌లో [illegible] శాంతిని నెలకొల్పడానికి [illegible] లక్ష్యసాధనకు అవసరమైన పోరాటానికి వెనుదీయమని స్పష్టంచేయడం జరిగినదని రక్షణమంత్రి పేర్కొన్నారు.

తాము చేసిన త్యాగాలకు [illegible] తగిన మూల్యాన్ని చెల్లించవలసిందేనని [illegible] టికి చీమ దానిని చెల్లిస్తున్నారని రక్షణమంత్రి స్పష్టంచేశారు.

శ్రీనగర్ నుంచి శ్రీమతి మృదులా సారాభాయికి బహిష్కరణ

శ్రీనగర్, ఆగస్టు 26— రాష్ట్రీయ జనతా పక్ష శ్రీమతి మృదులాసారాభాయి వర్తమానిస్తూంగా శనివారం ఆమెను శ్రీనగర్ విడనాడ వలసిందిగా కోరారు.

ఈ మేరకు పోలీసు అధికారులు ఆమెకు నోటీసు అందజేసినట్లుగా తెలుస్తున్నది.

పాక్ మద్దతుగల కాశ్మీర్ ప్రవేశించడం ప్రారంభించి నప్పటినుంచి శ్రీ మృదులా సారాభాయి ఇక్కడ ఉన్నారు. అజ్ఞాలా అనుకూలురతో ఆమె మంతనాలు కొనసాగిస్తున్నారు.

బొంబాయి, ఆగస్టు 27— ఆకాశం మేఘావృతమైవున్న కారణంవల్ల అమెరికా వారు రోదసీలోకి ప్రయోగించిన "జెమినీ-5" ను నగర వాసులు చూడడానికి అవకాశం లేకుండా పోయింది.

"జెమినీ-5"బొంబాయిమీదుగా నిన్న ఉదయం అయిదు గంటల 18 నిముషాలకు ప్రయాణం చేసింది.

ఆకాశం మేఘావృతమైవున్న కారణంచేత ఎవరికీ గోచరం కాలేదు.

తమ సైనిక జీవన పరిస్థితులను మెరుగుపరచాలన్న అభిప్రాయం పాక్ ముందుకుపోతే ఏ కొలాన చేయని. దోపిడీలు, అమాయకులను బలవంతంగా వారు ఇక్కడకు తీసుకొని వస్తున్నారని, రాష్ట్రపతి పేర్కొన్నారు.

తన ఉత్తమ సంప్రదాయానికి అనుగుణంగా మన సైనికులు ప్రవర్తించినందుకు వారిని అభినందిస్తున్నామని, గతంలోలే ప్రశాంత నీయమైన చరిత్రను సృష్టించిన మన సైన్యం ఇక్కడ మరోసారి ఆ విషయాన్ని ఋజువు పరచిందని రాష్ట్రపతి పేర్కొన్నారు.

దాడిని విజ్ఞాపించాలంటే మనమే ఎదురుదాడికి దిగవలసిన కొన్ని సందర్భాలు ఉంటాయని. దీనికి కూడా మన సైనికులు సిద్ధంగా వున్నారని, ఏ సమయంలో ఎటువంటి దాడి జరిగినా

కాకినాడ వార్తలు

శ్రీ కొచ్చెర్లకోట నటనా కౌశలం

సన్మాన సభలో ప్రముఖుల ప్రశంస

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాకినాడ, ఆగస్టు 27— స్థానిక సూర్యకళా మందిరంలో మొన్న "కాళిదాసు" నాటకం ప్రదర్శించిన సందర్భంలో "కాళిదాసు" పాత్రధారి శ్రీ కొచ్చెర్లకోట సత్యనారాయణకు ముసిద్ధ పారిశ్రామికవేత్త శ్రీ కొండ కృష్ణంరాజు సన్మానించారు. సభకు రిటైర్డు డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ బి. వి. సుబ్బారావు అధ్యక్షత వహించారు.

"హాస్య నటచక్రవర్తి" శ్రీ గరికపాటి భోగీశ్వరం ఈ సందర్భంగా శ్రీ సత్యనారాయణ నటనాకౌశలం అగ్గలించారు. స్థానిక పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ యర్రమిల్లి రామచంద్రరావు, శ్రీ ఎస్. పి. ఎల్. ఆనంద్, శ్రీ కొచ్చెర్లకోట ఆంధ్ర నాటకరంగానికి చేసిన సేవలు వర్ణించారు. శ్రీ కల్లా ప్రగడ రామచంద్రరావు మాట్లాడుతూ శ్రీ కొచ్చెర్లకోట సత్యనారాయణ "కాళిదాసు" వంటి నాటకాలు ప్రదర్శించి బహుమంచుకు అభినందించారు.

తమకు జరిగిన మన్నన్నానికి శ్రీ సత్యనారాయణ ఉద్వేగభరిత కృతజ్ఞతలు ప్రకటించారు.

ఎ. వీరవరం పంచాయతీ సర్‌పంచ్ తొలగింపు

జిల్లా కలెక్టర్ శ్రీ అనకాపల్లి పయిద్ అమలాపురం తాలూకా ఎ. వీరవరం పంచాయతీ సర్‌పంచ్ జరిగ్యామ్‌ను పదవి నుంచి తొలగిస్తూ ఉత్తరువు వెలువరించారు. పంచాయతీ సభ్యులు తొమ్మిది మందిలో ఆరుగురు, ఆయనమీద అవిశ్వాస ప్రకటించడం వలన, ఆయన ఈ చర్య తీసుకుంటూ ఉన్న సర్‌పంచుగా ఈ బాధ్యత నిర్వహించవలసిందిగా కోరారు.

సామర్లకోటలో శ్రీకృష్ణ జయంత్యుత్సవం

శ్రీకృష్ణ జయంత్యుత్సవ సందర్భంలో సామర్లకోట స్థానిక మందిరంలో కృష్ణపూజ, గోపూజలు నిర్వహించారు. గోపంచకం క్షీరాభిషేకం అధ్యక్షతన ఈ ఏర్పాట్లు జరిగాయి.

శ్రీ మోహనకృష్ణ తదితరులు కృష్ణమూర్తి కల్పారు. దక్షిణ రైల్వే మెకానికల్ ఇంజనీర్ డాక్టర్ వి. ఎస్. మూర్తి దంపతులు గోపూజ చేశారు.

తదుపరి సామర్లకోట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ చిత్రపు వెంకటాచలం అధ్యక్షతన ఒక సభ జరిగింది

వ్యవస్థాపకులు శ్రీ కె. జానకిరామారావు సభికులకు స్వాగతం చెప్పారు. శ్రీయుతులు పి. శేషగిరిరావు, అపాప్రవీణ బి. సూర్యప్రకాశం ప్రసంగించారు. శ్రీ మైలవరపు రంగారావు వందన సమర్పణ చేశారు.

సామర్లకోటలో శ్రీ పొన్నాడ గంగాధరానికి బిరుదు ప్రదానం

సామర్లకోట విజ్ఞాన మందిరి అధ్యక్షుడు ఇటీవల సంగీత పాఠశాల ప్రధానాచార్యులు శ్రీ పి. జి. వి. నారాయణ అధ్యక్షుడు సంగీత కార్యక్రమం జరిగింది. స్థానీయ దాలిపర్తి విశ్వనాథ శిష్యులు శ్రీ పొన్నాడ గంగాధరం నాదస్వరం, శ్రీ దోమాడ సూర్యారావు డోలు వాయించారు.

సభలో పెద్దల సమక్షాన శ్రీ పొన్నాడ గంగాధరానికి "నాదస్వర విద్వాన్" అనే బిరుదు ప్రదానం చేశారు.

సంస్థ కార్యదర్శి శ్రీ మైలవరపు రంగారావు అభినందనతో సభ ముగిసినది.

రోటరీ క్లబ్ సమావేశంలో శ్రీ దేవానందం ప్రసంగం

స్థానిక రోటరీక్లబ్ సమావేశం శ్రీ ఎస్. హెచ్. ఎన్. బి. శర్మ అధ్యక్షతన మొన్న జరిగినది. అమెరికా, కెనడాలలో జరిగిన బాస్కెట్ బాల్ పర్యటన సమావేశంలో పాల్గొని ఇటీవల తిరిగి వచ్చిన స్థానిక మెట్రిక్యులేషన్ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ వి. ఎస్. దేవానందం కెనడాలో తమ పర్యటనా విశేషాలు గురించి ప్రసంగించారు.

శ్రీ దేవానందం తమ కెనడా పర్యటన గురించి ప్రసంగిస్తూ, "మీరు సహాయం చేయడానికి మాకు సహాయంచేయండి" అన్న కెనడా ప్రజల ఆదర్శం తమను ముగ్ధుల్ని చేసిందని పేర్కొన్నారు. కెనడాలో విద్యావిధానాన్ని గురించి మాట్లాడుతూ, అక్కడ విద్యార్థులకు నిర్బంధోపాటు సాంకేతిక విద్యలో కూడా శిక్షణ విస్తారవి అన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల మంచి క్రమశిక్షణతో మెలగుతారని శ్రీ దేవానందం వెల్లడించారు.

కెనడా దేశం పారిశ్రామికంగా చురుగ్గా వృద్ధి చెందుతున్నా, ప్రజల మనోభావాలకి ఎక్కువ విలువనిస్తారని ఆయన తెలియజేశారు.

కోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు శ్రీ సన్యాసిరావు వందన సమర్పణ చేశారు.

పామర్రు, ఆగస్టు 27— ఈ నెల 29 వ తేదీ సాయంత్రం వాడగు గంటలకు బందరు కృష్ణాజిల్లా ఆంధ్రమహిళా సభ కార్యాలయంలో భారత సమాజ సంఘం అధ్యక్షుడు శ్రీ శేషమర్మ రామచంద్రరావు అధ్యక్షతన "సహ ప్రావరాళి" శ్రీ శ్రీరాం నిరంజన్మకవి 82వ జన్మదినోత్సవం జరుగుతుందని శ్రీ యుతులు కోగంటి హరి మల్లికార్జునరావు, శ్రీ వెంకట సుబ్బయ్య తెలియజేశారు.

విశాఖపట్నం వార్తలు

సాంఘిక సేవకులకు శాస్త్రీయ శిక్షణ

ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆధ్వర్యాన నిర్వహణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విశాఖపట్నం, ఆగస్టు 27—ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని సాంఘికసేవా శాస్త్ర విభాగం ఆధ్వర్యాన రెండు వారాలపాటు ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం, విశాఖ, తూర్పు పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలలో వివిధ సాంఘిక సేవా సంస్థలలో వృత్తిరీత్యా పనిచేసే 20 మంది సంఘసేవకులకు శిక్షణ గరపుకున్నారు. దాదాపు సాంఘిక సేవా శాస్త్ర ప్రధానాధ్యాపకులు ఆచార్య కళగం వాసుదేవమూర్తి పర్యవేక్షిస్తున్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపన్యాసకులు శ్రీ వి. వి. ఎస్. పాత్రుడు కార్యనిర్వాహక బాధ్యతగా శాస్త్రక్రమాలను జయప్రదంగా నిర్వహిస్తున్నారు.

ప్రొఫెసర్ టింట్నర్ ప్రసంగం

ప్రొఫెసర్ జెర్హార్డు టింట్నర్ ఆంధ్ర యూనివర్సిటీ అర్థిక సహకార విభాగాల విద్యార్థులనుద్దేశించి ఉత్పత్తి కార్యక్రమాలపై ఈ నెల 24వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు ఉపన్యసించారు. ఈ ఉపన్యాసానికి అర్థిక, గణిత, సాంఘిక శాస్త్ర విద్యార్థులు, ప్రొఫెసర్లు హాజరయ్యారు.

ప్రొఫెసర్ టింట్నర్ దక్షిణ కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో అర్థిక, గణిత శాస్త్రాలలో డాక్టరేట్ పుచ్చుకున్నారు. ఆయన ప్రత్యేక వ్యవసాయ విధానాల మీద తీయబడ్డ ప్రత్యేక నిపుణుడు.

శ్రీ గోపాలకృష్ణనాయర్ రాక

ఆంధ్ర విశ్వవిద్యాలయ వ్యవహారాలను పరిశీలించడానికి రాష్ట్ర ప్రభుత్వంచే నియమించబడిన ఆంధ్ర హైకోర్టు న్యాయమూర్తి శ్రీ గోపాలకృష్ణనాయర్ మొన్న హైదరాబాద్ నుంచి ఇక్కడకు వచ్చారు. ఆయన వర్సిటీ గెస్ట్ హౌస్‌లో ఉంటారు.

శ్రీ శ్రీనివాసరావుకు రెడ్‌క్రాస్ సన్మానం

విశాఖపట్నం జూనియర్ రెడ్‌క్రాస్ కార్యదర్శి శ్రీ బి. శ్రీనివాసరావు గత శుక్రవారం జూనియర్ రెడ్ క్రాస్ ఉద్యమాన్ని వ్యవస్థీకరించడానికి మార్కెట్టుకు వెళ్లారు. ఈ సందర్భంలో రెడ్‌క్రాస్ కార్యకర్తలు ఆయనకు వీడ్కోలు సభను ఏర్పాటు చేశారు.

విశాఖపట్నం జూనియర్ కలెక్టర్ శ్రీ ఎస్. సుబ్రహ్మణ్యం సభకు అధ్యక్షత వహించారు. వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కార్యకర్తలు శ్రీ శ్రీనివాసరావు సేవలను ప్రశంసించి ఆంధ్రప్రదేశ్ రెడ్ క్రాస్‌లో ఉత్తరువదవి చేపట్టినందుకు అభినందించారు.

సన్మానానికి సమాధానం చెప్పుతూ శ్రీ శ్రీనివాసరావు విశాఖపట్నం జిల్లా జూనియర్ రెడ్‌క్రాస్ రాష్ట్రంలో ప్రథమస్థానం వహించాలని తమ ఆకాంక్షను వ్యక్తం చేశారు. కార్యకర్తల శుభాకాంక్షలు తనకు గుర్తుగా అభిమానంతో ఉత్తేజాన్ని కలిగిస్తుంటాయని ఆయన చెప్పారు.

మోటారు కార్మికుల సమ్మె వాయిదా

విశాఖపట్నం సిటీబస్సు సర్వీసులకు రిక్షా సర్వీసులకు పట్టిన తగాదా చివరకు రిక్షా సర్వీసుల సిటీ బస్సు సర్వీసులను కలిపేటానికి పరిణమించింది. ఫలితంగా గత మూడు రోజులుగా విశాఖపట్నంలో సిటీ బస్సుల రాకపోకలు చేశారు.

గత మూడులో సిటీబస్సు సర్వీసుల బస్సు యజమానులకు కార్మికులకి జరిగిన మోటారు యజమానుల సంఘం వర్కర్లు సమ్మె ఈ నెల 25 నుంచి ఒక వారం రోజులపాటు వారి సమ్మెను వాయిదా వేయవలసిందిగా కోరారు. ఈ అభ్యర్థనను బట్టి జిల్లా అధికారులతో సంప్రతింపులు జరిపే దానికి నిమిత్తమైనదని తెలుస్తోంది.

మోటారు వర్కర్ల మేనేజింగు కమిటీతో అత్యవసర సమావేశం జరిపి సమ్మెను నెల్లాళ్ళు 5 వ తేదీ వరకు వాయిదా వేయాలని తీర్మానించినది.



నెల్లూరులో మొన్న జరిగిన శ్రీ వెంకటేశ్వర ఇండస్ట్రీస్ ప్రారంభోత్సవం సందర్భంలో మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి ఉపన్యసిస్తున్న దృశ్యం. వేదికపై ఆర్థిక మంత్రి డాక్టర్ చెన్నారెడ్డిని కూడా చూడవచ్చు

కర్నూలు హైస్కూలు విద్యార్థుల సమ్మె

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, ఆగస్టు 27— స్థానిక మునిసిపల్ హైస్కూలు విద్యార్థులు మొన్న ఉదయం నుంచి క్లాసులకు వెళ్ళకుండా సమ్మెచేశారు. ఈ సమ్మె ముఖ్యంగా కలిపాలకు మధ్యాహ్నం స్కూలుకు సెలవు ఇవ్వనందుకే ఉద్దేశించబడింది. మామూలుగా ఎప్పుడూ కలిపాలకు మధ్యాహ్నం స్కూలుకు సెలవే ఉంటుంది. అయితే ఇటీవల జరిగిన పరీక్షల వల్ల స్కూలుకు ఎగ్గొట్టారని వారోజులను కలపడానికి శనివారం మధ్యాహ్నంకూడా క్లాసులు నడుపుతున్నారు.

సురవరం ప్రతాపరెడ్డి వర్ధంతి; మహబూబ్‌నగర్‌లో 30 న

వనపర్తి, ఆగస్టు 27—స్థానిక జ్యోతి కళాసాహిత్య, సాంస్కృతిక సమితి, మహబూబ్‌నగర్ సారస్వత సేవాసమితి ఆధ్వర్యాన ఈ నెల 30 వ తేదీ సాయంత్రం అయిదు గంటలకు మహబూబ్‌నగర్ టౌన్ హాల్‌లో జిల్లా కలెక్టర్ శ్రీ అదంటి సత్యనారాయణ అధ్యక్షతన శ్రీ సురవరం ప్రతాపరెడ్డి వర్ధంత్యుత్సవం జరుగుతుంది. డాక్టర్ బిరుదురాజు రామరాజు, శ్రీ గిడుగు రామమూర్తి, శ్రీ మల్లికార్జున శర్మ ఉపన్యసిస్తారు. ఈ సందర్భంలో కవి సమ్మేళనం కూడా జరుగుతుంది.

ఆకాశవాణి

ఆదివారం, ఆగస్టు 29

(శక 1887 భాద్రపద 7)

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6.30 శుభోదయం. 6.40 ఆంగ్లంలో వార్తలు. 6.45 భక్తిరంజని. 6.55 సూక్తిముక్తావళి. 7.00 తెలుగులో వార్తలు. 7.15 ప్రాంతీయ. 7.30 అమరవాణి (హైదరాబాద్ నుంచి రిలే). 7.45 సుబ్బలక్ష్మిగీతాలు. 8.00 ఆంగ్లంలో వార్తలు. 8.30 బొమ్మరిల్లు. మ॥ 12.30 కె. సుబ్రహ్మణ్యశర్మ: వయోలిన్ 1.00 రంగవల్లి (హైదరాబాద్ నుంచి రిలే). 1.50 తెలుగులో వార్తలు. 2.00 హైదరాబాద్ ఎ వలె. సా॥ 5.30 స్థానిక ప్రకటనలు. 5.35 శమంతకమణి-హరికథ శాఖీయం 6.15 ప్రాంతీయ వార్తలు. 6.25 ప్రసంగాంశం (హైదరాబాద్ నుంచి రిలే). 6.30 వ్యవసాయిక వివరాలు (హైదరాబాద్ నుంచి రిలే). 7.00 తెలుగులో వార్తలు. 7.15 విశేషాలు (హైదరాబాద్ నుంచి రిలే). 7.30 పరవళి నోదిని-సమస్యాపూరణం. 7.45 చిత్రతరంగిణి-ఫిల్మ్ సంగీతం. 8.00 పాల్టాల్ కె. వి. నారాయణస్వామి. 8.45 రాగసంగీతం. 8.55 నేటి విశేషం. 9.00 ఆంగ్లంలో వార్తలు. 9.25 విరామ సంగీతం. 9.30 లయవిన్యాసం. 9.45 లలిత సంగీతం. 10.00 కె. సుబ్రహ్మణ్యశర్మ: వయోలిన్ 10.30 ఆంగ్లంలో వార్తలు. 10.35 వాతావరణ మూచన. జన గణ మన. ఉపసంహారం.

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6.30 సుప్రభాతం. 6.40 ఆంగ్లంలో వార్తలు. 6.45 భక్తిరంజని (విజయవాడ నుంచి రిలే). 8.55 సూక్తిముక్తావళి. 7.00 తెలుగులో వార్తలు. 7.15 లలిత సంగీతం. 7.30 అమరవాణి. 7.45 దాసకీర్తనలు: తల్లి 8.00 ఆంగ్లంలో వార్తలు. 10.00 స్వాతి హార్మోనీ: తల్లి శేషా వీణ సంగీతం; ఏకాంత. మ॥ 12.30 చిత్రజగత్. 1.00 రంగవల్లి. 1.40 స్వరవల్లరి. 1.50 తెలుగులో వార్తలు. 2.00 ప్రాదేశిక వంగీత్. 2.30 బాలవినోదం. 3.00 "పేదరి లక్ష్యపెడతాడా"-నాటిక. సా॥ 5.30 స్థానిక ప్రకటనలు. 5.35 విజయవాడ వలె. 6.00 పద్యనటనం. 6.15 ప్రాంతీయ వార్తలు. 6.25 ప్రసంగాంశం. 6.30 వ్యవసాయిక వివరాలు (విజయవాడ నుంచి రిలే). 7.00 తెలుగులో వార్తలు. 7.15 విశేషాలు. 7.30 పరవళి నోదిని-సమస్యాపూరణం (విజయవాడ నుంచి రిలే). 7.45 రాష్ట్రగీతావళి. 8.15 ఈ మాసపు పాట. 8.20 నగరవలి. 8.45 పరిచయక్రమం. 8.55 వేలి విశేషం. 9.00 ఆంగ్లంలో వార్తలు. 10.15 సితార్. వయోలిన్. 10.30 ఆంగ్లంలో వార్తలు. 10.35 వాతావరణ మూచన. జన గణ మన. ఉపసంహారం.

హైదరాబాద్-బి

39.42 మీ (3855 కిలోసై)

ఉ॥ 6.30 హైదరాబాద్ ఎ వలె. 8.00 హైదరాబాద్ ఎ వలె. 8.30 నోరి నగరూపణం: వయోలిన్. మ॥ 12.30 హైదరాబాద్ ఎ వలె. 2.10 భక్తిరంజని సంగీతం. 2.20 హైదరాబాద్ ఎ వలె. సా॥ 6.30 హైదరాబాద్ ఎ వలె. 7.00 తెలుగులో వార్తలు. 7.15 హైదరాబాద్ ఎ వలె. 8.30 చిత్రసీమ. 8.45 హైదరాబాద్ ఎ వలె. 9.30 టి. ఆర్. మహాలింగం: వేణువు. 10.30 హైదరాబాద్ ఎ వలె. 10.35 వాతావరణ మూచన. జన గణ మన: ప్రసార సమాప్తి.

మద్రాస్-ఎ

416.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6.30 మంగళ గానం. 7.00 సంగీతమంజరి. 7.20 చిత్రగానం 8.00 మధుర గీతం. 8.15 కదలూర్ ఎమ్ సుబ్రహ్మణ్యం. మ॥ 1.00 వాద్యగోష్ఠి. 1.30 చిత్రగానం. 1.50 గీతమంజరి. సా॥ 5.30 ఆర్. వీణాపాణి. 6.20 పద్యగీతం. 7.00 [illegible] 7.30 వ్యవసాయ దాసులకు. 8.15 ముదికొండ ఎన్. ఎల్. కృష్ణమూర్తి. 8.40 కమలా [illegible] వీణ. 9.30 [illegible] 10.30 [illegible] మూచన. జన గణ మన. ప్రసార సమాప్తి.

మద్రాస్-బి

[illegible] (1420 కిలోసై)

ఉ॥ 6.30 [illegible] 6.40 [illegible] మద్రాస్ వలె. 7.00 తెలుగులో వార్తలు. 7.30 [illegible] ఆంగ్లంలో వార్తలు. 8.15 [illegible] 8.45 [illegible] 12.30 [illegible] 1.00 [illegible] 1.30 [illegible] వార్తలు. 1.50 తెలుగులో వార్తలు. 2.00 [illegible] 2.30 [illegible] 8.00 ఆంగ్లంలో వార్తలు. 8.20 [illegible] 8.35 [illegible] 9.00 [illegible] 10.00 [illegible] 10.15 [illegible] 10.30 [illegible] 10.35 [illegible] జన గణ మన. ప్రసార సమాప్తి.

తెనాలి-రేపల్లె రైల్వేలైన్ కేంద్రానికి అప్పగింత

గుంటూరు జిల్లా పరిషత్ నిర్ణయం

గుంటూరు, ఆగస్టు 27—

తెనాలి-రేపల్లె రైల్వే లైనును సెంట్రల్ రైల్వే బోర్డుకు అమ్మివేయడానికి గుంటూరు జిల్లా పరిషత్ నిర్ణయించింది. ఈ నిర్ణయం ప్రకారం వచ్చే సంవత్సరం ఏప్రిల్ నాటికల్లా జిల్లా పరిషత్ నిర్వహణలో గల రైలు మార్గాన్నంతటినీ కేంద్ర ప్రభుత్వం కొనుగోలుచేసి స్వాధీనం చేసుకుంటుంది.

గుంటూరు జిల్లా బోర్డుకు, సెక్రటరీ అండ్ అధ్యక్షులు శ్రీ పి. ఎ. ప్రసాదరావు గురువారం సమితి అధ్యక్షులు శ్రీ కె. రామదాసు ప్రభృతుల ఈ చర్చలో పాల్గొన్నారు.

శ్రీ మద్ది సుదర్శనం

ఆఫ్రికా పర్యటన సందర్భంలో గుంటూరులో సన్మానం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుంటూరు, ఆగస్టు 27— రిజర్వ్‌బ్యాంక్ డైరెక్టర్ శ్రీ మద్ది సుదర్శనం భారత వాణిజ్య మండలి తరపున వాణిజ్య సమాచార సమితి సభ్యులు అ. ఏ. సా. తనికెళ్ల దేశాలలో పర్యటించడానికి వెళ్ళే సందర్భంలో మాట్లాడుతూ, ఈ మధ్యాధ్యాన పర్యటన అ. ఏ. సా. దేశాలలో పరిశ్రమల ప్రారంభించడానికి అవకాశాలను పరిశీలించే నిమిత్తం అక్కడికి వెళ్లినట్టు తెలిపారు.

ఇండియన్ టుబాకో అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ వై. కె. యన్. ప్రభాకరరావు సమావేశానికి అధ్యక్షత వహించారు. కార్యదర్శులు శ్రీ చేబ్రోలు హనుమయ్య, "ఆంధ్రజ్యోతి" మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కె. యల్. యన్. ప్రసాద్ శ్రీ మద్దిసుదర్శనంగారికి అభినందనల తెలుపుతూ వారు తిరిగి వచ్చిన తరువాత మూడవ పరిశ్రమల స్థాపించడానికి యువకులకు పారిశ్రామిక నైపుణ్యం ప్రోత్సహించగలరని అన్నారు.

శ్రీయుతులు జి. రంగనాయకులు, పి. అదినారాయణ, పంగామేశ్వరరావు, కె. రామకృష్ణమూర్తి మొదలగు పెద్దలు శ్రీ మద్దిసుదర్శనంగారి పర్యటన విజయవంతం కావాలనే అకాంక్షను వెలిబుచ్చారు.

గొంతుగన్నొప్పి?



శీఘ్రముగా నివారణ నిచ్చును!

పెప్స్‌తో గొంతుగన్నొప్పి, జలుబులు, మరియు బ్రాంకైటిస్‌ను... శీఘ్రముగా కమత్కరవరి నివారణ చేయును. ఇది పిల్లలకు కూడా సురక్షితమైనది.

అన్ని ఔషధ స్టోర్స్ మరియు కెమిస్టులవద్ద దొరుకును.

SHBI-FP-7 TEL

ఆంధ్రప్రదేశ్‌కు సోల్ డిస్ట్రిబ్యూటర్లు: మెసర్స్ వినోద్ అండ్ కంపెనీ, పోస్టు బాక్సు 148. హైదరాబాద్-12.

అనేక వ్యాధులమీద పనిచేయు ఒకే దివ్యౌషధం

శివమాణిక్యప్రసాద్ 80 బిళ్లలు రు. 15/—
స్పెషల్‌క్లాసు రు. 25/—

అనేక వ్యాధులు రోజులలో గుణం అవ్వడంగల గొప్ప దివ్యౌషధం. అతిమూత్రం, మధుమేహ (Diabetes) రక్తపోటు, మేహవ్రణములు, మేహమప్పులు, నెరవు దళవట్లు, వాపులు, దుర్మార్గపుణ్ణు, శీఘ్రస్కలనం, నరాలు, కండరాలు, నరాలు, కుడుపులు తగ్గించును. అజీర్ణం, మలబద్ధం పోగొట్టి సరమణాలు నిశిత బలంచేసి పుంపత్వముకల్గును. స్పెషల్ క్లాసు బిళ్లలు వాడిన బొట్లి (శిల్పమత్తులు) పోస్టుకు. 20 రోజులలో గుణం.

డా॥ పెద్దింటి శివప్రసాదశాస్త్రి,
మైగ్రాం కోడ్. రాజమండ్రి—1.

మొలలను అణచివేసే కొత్త విధానం

దురదను పోగొట్టి— త్వరితంగా నొప్పిని నివారించును.

ప్రపంచమంగా, సిద్ధాంత ఒక కొత్త విధానము కనిపెట్టినది. దానికి నొప్పి లేని కొత్త విధంగా మొలలను అణచుట. దురదను నెత్తుట కారుటను నిలిపి, నొప్పిని పోగొట్టుటకు ఆశ్చర్యకరమైన శక్తి గలదు. శస్త్రచికిత్సలేకుండా శీఘ్రముగా ఈ విధంగా మొలలను నివారించి — నొప్పి, దురద త్వరలో నివారించబడి. మళ్లా నొప్పి పొందుచున్నవారు మొలలు అణచి పోయిన వుండరనిరి.

అన్నివిధాల మంచిది అత్యాశ్చర్యకర విషయమేమనగా 10-20 నిముషాలు పట్టుకొని స్నానం సందర్భంలో ఈ విధానం నిరూపితమైనది.

ఈ విధానం, ఒక కొత్త విధానమైనప్పటికి అమెరికా లో ఒక ప్రసిద్ధిగాంచిన వైద్యశాస్త్రజ్ఞుడు కనిపెట్టినట్టిది. ఈ కొత్త విధాన పద్ధతి అయింట్ మెంటు రూపంలో సమర్పించబడినది. దాని పేరు ప్రివిలేజ్ హెమోరాయిడ్స్ మొలలను పూర్తిగా అణచి వేయుటకు కోరు దానితో పాటు, ప్రివిలేజ్ హెమోరాయిడ్స్ శక్తి గలదు. కాబట్టి ఎప్పుడైనా ఉపయోగించవచ్చును. తీసుకోకుండా తొలిగించివేస్తుంది.

మీకు మూలవ్యాధిపట్ల బాధపడుచున్న యెడల ప్రివిలేజ్ హెమోరాయిడ్స్ గురించి ఒక చిన్న పత్రికను కోరండి (ఉచితము, తెలుగు, ఇంగ్లీషులో లభించును.) దీనికి ఈ చిరునామాకు వ్రాయండి: — డిపార్ట్‌మెంట్, 57 ఎ, పి. మేయర్స్ అండ్ కం, లిమిటెడ్, పోస్టు బాక్సు నం. 878, బొంబాయి - 1.

ప్రివిలేజ్ హెమోరాయిడ్స్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము రోడ్సు & బిల్డింగ్స్ డిపార్టుమెంటు

చిట్ టెండరు నోటీసు

నెం. 9/65-66 Dt 20-8-65

ఈ క్రింద పదవారి పట్టికలో పేర్కొనబడిన పనులకు ది 30.9.65 తేదీ సాయంత్రము గం. 3.00 (భారత కాలమాన ప్రకారము) లకు లంపుసమ్ కాంట్రాక్టు పద్ధతి మీద సీలు చేసిన టెండర్లు చీఫ్ ఇంజనీర్ వారి కార్యాలయమునందు (బీగం పేట, హైదరాబాద్-16) చీఫ్ ఇంజనీరు వారిచే గాని లేక వారి అనుమతిపొందినవారిచే గాని తీసుకొనబడి అదేరోజు సాయంత్రము గం. 3.00 లకు తెరువబడును.

వరుస నెం.	పని వివరములు	సిగ్నేచర్ ఇంజనీరు (ఆర్ & బి)	పెండరు ఫారముల ఖరీదు అమ్మకపు వన్నుతో సహా	ప్రథమ దరావతు సొమ్ము	పని పూర్తి చేయు కాల పరిమితి
			రు. పై.	రు.	
1.	హైదరాబాదు-మచిలీపట్నం రోడ్డు, మైలు 87/2 నుంచి నల్గొండ 99/0 వరకు స్పెషల్ రిపేర్సు చేయుట		20.40	6000/-	6 నెలలు
2.	అదే రోడ్డు మైలు 99/0 " నుంచి 107/0 వరకు స్పెషల్ రిపేర్సు చేయుట		20.40	7000/-	6 నెలలు

అలస్యముగా వచ్చిన పెండర్లుగాని, లేదా ప్రథమ దరావతు చలానాలు జతపర్చక వచ్చిన పెండర్లు గాని అంగీకరించబడవు. ప్రథమ దరావతు సొమ్మును ప్రభుత్వ ఖజానాలో గాని లేదా స్టేట్ బ్యాంకులో గాని వేసి దాని మొత్తమునకు చలానా పెండరుతో జాబు పంపుకొనవలసియున్నది. ప్రథమ దరావతు సొమ్ము చలానా రూపములో తప్ప ఇమ్పుర్సెస్ నోట్సు లేదా బాండ్ల రూపములో గాని, మరియే ఇతర రూపములో గాని అంగీకరించబడదు. పెండరుదారులు వారి రేట్లను అక్షరములలోను, అంకెలలోను వ్రాయవలసియున్నది. మరియే ప్రతి యొక్క బిడ్డుమునకు అగు మొత్తమును కూడ చూపవలసియున్నది.

ఈ పనులకు సంబంధించిన పెండరు ఫారములు, జాబితాల వివరములు, పెండరు పెట్టగోరువారికి ది 20.9.65 నుండి 28.9.65 వరకు చీఫ్ ఇంజనీరు (ఆర్ & బి) వారి ఆఫీసు నందు, అఫీసు పనిదినాలు పనిగంటలలో ఒక్కొక్కటి పని కొరకుగా చూపబడిన మొత్తమునకు, ఆయా సిగ్నేచర్ ఇంజనీరు వారి పేరున Remittances P W Remittances III other remittances Items adjustable towards Cost of tender Schedules వర్తించు గమ్యస్థానాలలో గాను, ప్రధాన బ్యాంకులలో గాను చెల్లించి, ఏదియు ఒక్కొక్కటి పని కొరకుగా చూపబడిన మొత్తమునకు చలానా ధరఖాస్తుతో జతపరచి పంపుకొనవలెనని సదరు పెండరు ఫారములు ఖరీదు ఎట్టి పరిస్థితులలను వాపసు ఇవ్వబడదు. పెండరుదారులు తమ పెండరుతో పాటు ప్రభుత్వమునకు తాము అదాయపు పన్ను కలుపుకొనే ఏమియూ లేదని ఐటాక్సుపన్నుకు తాము అదాయపు పన్ను పొందిన పర్మిషెన్సు జతపరచవలసి యున్నది.

ఏదియైనా పెండరు గాని, పెండర్లు గాని యే కారణము చూపకయే నిరాకరించుటకు చీఫ్ ఇంజనీరు (ఆర్ & బి) వారు కల్గియుండును.

(సం) సి. కృష్ణారెడ్డి,
చీఫ్ ఇంజనీరు (ఆర్ & బి)
హైదరాబాదు.

లఘు పరిశ్రమలకు అడ్వాన్సులు ఇచ్చునపుడు దీనికంటే



మీకు దీనియందే ఎక్కువ శ్రద్ధ వుంది

అడ్వాన్సు నిమిత్తం మీరు మైనర్ హోమోలోగేషన్ కొరకు మీరు చింతిస్తున్నారా? లేదు. మీ గౌరవం, సమర్థత కార్యచరణ చేస్తే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో తగినంత హామీ కలదు.

మేము ఇచ్చునది: సులభ మారుపడులు, తక్కువైన సరుకు, అధికారము ఉన్నవారికి సంతోషము మరియు యంత్రముల హామీ మీద అడ్వాన్సులు.

అప్పు తీసుకొను వారు ముడి సరుకులను నిరంతరంగా వాడు కొనే పద్ధతి క్రింద ఫీడ్లరీ పైపు అడ్వాన్సులు; మధ్యమ గడువు అప్పులు 10 సంవత్సరములు మరియు దీర్ఘ గడువు అప్పులు 15 సంవత్సరములు వరకు.

అధనపు సదుపాయాలు! నేషనల్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ లిమిటెడ్‌లో మీరు రిజిస్టర్ చేసుకొనియుండి, ప్రభుత్వ కాంట్రాక్టును కలిగియున్నట్లయితే, ముడి పదార్థముల కొనుబడి నుండి బిల్స్‌లో డిస్కౌంటింగ్ వరకు మేము మీకు ప్రత్యేక అప్పు సదుపాయము [illegible]

స్టేట్ బ్యాంక్—సేవ నిమిత్తం

Lrb-Alpers. S.33 T.

అనాథ శరణాలయానికి ప్రభుత్వ సహాయం

ముఖ్యమంత్రి హామీ

హైదరాబాద్, ఆగస్టు 27 — ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి పత్నీ సమేతంగా మొన్నసాయంత్రం నాంపల్లిలోని అనిమల్ గుర్తా అనాథశరణాలయాన్ని సందర్శించారు. స్థానికులగు దాతల దాతృత్వం చేతనూ, ప్రభుత్వ సహాయం చేతనూ ఈ అనాథశరణాలయాన్ని నిర్వహిస్తున్నారు.

ముఖ్యమంత్రి దంపతులు శరణాలయంలోని అనాథలను పరామర్శించారు. వ్యాయామం, మైదరి వనులలో అనాథులు శిక్షణ పొందుతుండగా బ్రహ్మానందరెడ్డి, శ్రీమతి రాధమ్మ బ్రహ్మానందరెడ్డిలు మిక్కిలి ఆసక్తితో పరిశీలించారు.

తరువాత అనాథలకు శ్రీమతి రాధమ్మ, బ్రహ్మానందరెడ్డి వస్త్రాలను, మిఠాయిలను పంచిపెట్టారు.

ముఖ్యమంత్రి దంపతులకు అనాథశరణాలయం అధ్యక్షులు శ్రీ ఎర్రం సత్యనారాయణ స్వాగతం చెప్పారు. అనాథులకు ఇపుడు సౌకర్యం చాలినంతగా లేదని అయన ముఖ్యమంత్రితో అన్నారు.

అనాథ శరణాలయం కార్యదర్శి శ్రీ బన్సీలాల్ గుప్తా అనాథ శరణాలయం కార్యక్రమాలను గురించి వివరించారు.

అనాథ శరణాలయం నిర్వహణా సక్రమంగా ఉన్నందున, ఆ సంస్థకు కావలసిన సౌకర్యాలను ఏర్పాటుచేయడానికి ముఖ్యమంత్రి వాగ్దానం చేసినట్లు తెలుస్తున్నది.

అమ్మం, ఆగస్టు 27— రాష్ట్ర అభివృద్ధి బుజాలకు కావలసిన డబ్బు అమ్మం జిల్లాలో ప్రారంభించిన రెండో రోజే పూర్తిగా వసూలైందని జిల్లా కలెక్టరు మొన్న చెప్పారు. అమ్మం జిల్లాలో 12 లక్షల రూపాయల వసూలు చేయడానికి నిర్ణయించబడింది.

రైతులు, వర్తకుల అధిక లాభాపేక్ష

ఆహార సమస్యను సృష్టిస్తున్నదని యల్లమందపాళెంలో మంత్రి విమర్శ

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిచే ఉన్నత పాఠశాల నూతన భవనాలకు ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి) నెల్లూరు, ఆగస్టు 27—

కొందరు రైతులు, మరికొందరు వర్తకులు బ్లాక్‌మార్కెట్ చేస్తున్నందువల్లనే ఆహార సమస్య చిక్కుగా తయారయిందని, అట్టివారిని దేశద్రోహులు అనవలెనని, న్యాయమైన రేట్లకు మంచి వరకు ప్రజలకు అందించడం తమ అభిమతమని రాష్ట్ర ఆహార శాఖ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి మొన్న యల్లయపాలెంలో అభిభాషించారు.

నెల్లూరు జిల్లా యల్లయపాలెంలో ఈ నెల 24వ తేదీ సాయంత్రం నెల్లూరు నటాలి రామిరెడ్డి జిల్లా పరిషత్ హైస్కూల్ నూతన భవనాలకు శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

ప్రతి జిల్లాకు పిల్లలతో వచ్చి వర్తకులు, రైతులను కలుసుకొని ఆహార సమస్య పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని చెబుతూ, లాభాల కోసం రైతులు 'తరకలు' కలవ తగవని, ముఖ్యంగా రైతులు ఆహారధాన్యాలలో కల్తి లేకుండా ప్రజలకు అందించడంలో సహాయపడవలెనని మంత్రి కోరారు.

కావలసిన ఎరువులు పకాలంలో రైతులకు సరఫరా చేసేలా అధికారులు కృషి చేయవలసిందని అయన అన్నారు.

కోవూరు సమితి అధ్యక్షులు శ్రీ కోవూరు శ్రీనివాసులురెడ్డి అతిథులకు స్వాగతం చెప్పారు. హైస్కూల్ కమిటి అధ్యక్షులు శ్రీ ఆర్. వి. జి. కృష్ణారెడ్డి, శ్రీ రామిరెడ్డి రామచంద్రారెడ్డి, పట్టాభిరామిరెడ్డి మొదలైన సభారులు మంత్రికి పూలమాలలు సమర్పించారు. మంత్రి ఎ. సి. సి. రెడ్డి నివ్వాలం తిలకించి జాతీయ పతాకం ఎగురవేశారు.

ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఆర్. సీతాపతిరావు పాఠశాల వివేదిక చదివారు. హైస్కూల్ నూతన భవనాలను ప్రభుత్వం గ్రాంటుపై ఆధారపడక ప్రతిగదిని వారి పేర్లతో సమారు లక్ష 50 వేల రూపాయల ఖర్చుతో దాతలు నిర్మించినట్లు వివేదికలో పేర్కొన్నారు.

పభకు శ్రీ అనం వంజీవరెడ్డి అధ్యక్షత వహిస్తూ ధనవంతులు ముందుకు వచ్చి ప్రభుత్వ సహాయం లేకుండా గొప్ప భవనాలు నిర్మించుకొని వందనుకు అభినందించారు. జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ ఎన్. చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ హైస్కూల్ బిల్డింగ్ పట్టూ ప్రతి గోడకు జిల్లా పరిషత్ 9 వేల మంజూరు చేసినదని త్వరలో సమారి గోడకట్టుకు సిమెంటు కొరాడు.

వాషింగ్టన్, ఆగస్టు 27. వియత్నాంసమస్య శాంతియుత పరిష్కారానికి అవకాశాలుగలవని అమెరికా ఉన్నతోద్యోగులు అశిస్తున్నారు.

విజయవాడ మాంసపు వర్తకుల ఇబ్బందులు

కబేళాకు సంబంధించి పురపాలక సంఘంతో పేచీ

విజయవాడ, ఆగస్టు 27— విజయవాడ మటన్ మర్చంట్స్ అసోసియేషన్ వారు చేసిన పత్రికా ప్రకటనలో ఈ క్రింది వివరాలు తెలియజేస్తున్నారు.

మేము కొత్తపేటలో మన్న కబేళాను గత శతాబ్దం పైగా ఉపయోగించుకుంటూ వట్టణ అవసరాలను తీర్చుకున్నాము. ఈ కబేళా పట్టణంలోనున్న అమ్మి వ్యాపార కేంద్రాలకు తగ్గరలో వున్నది.

ఇప్పుడు విజయవాడ పురపాలక సంఘం ఇంటికిలాది వెయ్యక పట్టణానికి అందమైన ప్రధాన రహదారి విద్యాధరపురంలో ఒక కబేళాను నిర్మించి మమ్మల్ని వందరను అక్కడకు మారమని కోరుతుంది. కొత్తగా నిర్మించబడిన ఈ కబేళాకు ఏవిధమైన సౌకర్యాలులేవు. కనీసం కబేళాకు అత్యంత ప్రధానమైన నీటి సౌకర్యం ఎంత మాత్రం లేదు. ఈ కబేళా పరిసరాలమధ్య నుండుటయే గాక ప్రతి సంవత్సరం వచ్చే బకాయేడు వరదలు ఈ ప్రదేశాన్ని నీటిమయంచేస్తుంటాయి.

మా ఇబ్బందులను పురపాలక సంఘాధికారులకు ఒక ప్రతినిధివర్గాన్ని పంపించి విన్నవించాము. కాని ఏ మాత్రం పరిణతం కనిపించలేదు. ఇక మార్గాంతరము లేక విజయవాడ పట్టణాన్లలో దావాపేక్షే అర్థర్ కూడా తెచ్చాము. కాని పురపాలకసంఘం మాతనంగా నిర్మించిన కబేళాకు అన్ని సౌకర్యాలు కలుగజేయగలమని యిచ్చిన హామీని పురస్కరించుకొని కోర్టు పై అర్థరును ఉపసంహరించింది. పరిస్థితులు ఈ విధంగా ఉండగా ఈ నెల 21 వ తేదీన కోర్టులో యిచ్చిన హామీలను అమలు జరపకుండా పురపాలక సంఘం కబేళామార్పునని మామీద వత్తిడి తెస్తున్నది. అంతేగాక పురపాలకసంఘం పాతకబేళాను మూసివేసింది. ఈ పద్ధతిగా పట్టణానికి ఆరు మైళ్ల దూరాన్ని మి హాయించి మరేమీ సౌకర్యాలు కలుగజేయకుండా మామీద ఈ వత్తిడి తెస్తుంది.

మేము క్రొత్త కబేళాకు మారడానికి అంగీకరించలేదు. ఈ నెల 21వ తేదీనుండి విజయవాడలో మాంసంలేదు. మాంసములేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. రొయ్యలు గ్రద్దు మొదలైన వాటి పరిణామ విపరీతంగా పెరిగిపోయాయి. కూరగాయల ధరలు కూడా అకాశాన్నంటాయి."

ఓవల్ క్రికెట్ టెస్ట్:

మొదటి ఇన్నింగ్స్‌లో దక్షిణాఫ్రికా చేతి అయిదు వికెట్లకు 156 పరుగులు

లండన్, ఆగస్టు 27—

నిన్న ఇక్కడ ఓవల్‌వద్ద ఇంగ్లండు, దక్షిణాఫ్రికాలమధ్య ప్రారంభమయిన మూడవక్రికెట్ టెస్టుపోటీ మొదటి ఇన్నింగ్సులో దక్షిణాఫ్రికాజట్టు బ్యాటింగ్ ప్రారంభించి, ఆటముగిసేసరికిఅయిదు వికెట్ల నష్టానికి 152 పరుగులు చేసింది.

దక్షిణాఫ్రికాజట్టు 109 పరుగులు చేసేసరికి జట్టులో సగం మందికిపైగా అవుట్ అయ్యారు. టీ సమయం తరువాత వర్షం రావడం మూలంగా ఆటను ఆపివేయవలసి వచ్చింది. అప్పటికే దక్షిణాఫ్రికా అయిదు వికెట్ల నష్టానికి 152 పరుగులు చేయగలిగింది.

ఇంగ్లండు జట్టులోని స్మిత్ చాలా త్వరితంగా ఓవెర్లను చేస్తున్న కారణంగా ఈ మూడవ క్రికెట్ టెస్టు పోటీ "డ్రా" అవడానికి ఎక్కువ అవకాశాలు కన్పిస్తున్నాయి.

అన్‌స్పిన్నర్ డేవిడ్ అలెన్ స్థానంలో మూడవ సీమర్‌గావచ్చిన కెన్‌హిగ్స్ 21 పరుగులు చేశారు. మరి రెండు పరుగులు చేసిన తరువాత, రెండవ క్రికెట్ టెస్టులో పాల్గొన్న ప్రముఖ క్రీడాకారుడు బ్రెయిన్ స్టాటమ్ ఆట లోపలికి తిరిగి ప్రవేశించాడు. ఎడ్డీబార్లో 18 పరుగులు స్కోరుచేసి అవుట్ అయ్యాడు.

ఫ్రెడ్ టెట్లీను దక్షిణాఫ్రికా జట్టులోని గ్రేమ్ పోలాక్ 12 పరుగులకే అవుట్ చేయడంతో దక్షిణాఫ్రికా జట్టు దాదా ఆరాటంగా కనిపించింది. కాలిగే బ్లాండ్ ఆటలో మంచి నైపుణ్యాన్ని ప్రదర్శించి త్వరితంగా పరుగులు చేయడంతో దక్షిణాఫ్రికా జట్టు అతడు తిరిగి తిరిగి రింగాయి. అలిబాక్సర్ సాయంతో వికెట్ల నష్టానికి 88 పరుగులు చేసి అవుట్ అయ్యాడు.

బ్లాండ్ 65 నిమిషాలలో 39 పరుగులు చేసి అనుమంచి నమ్మకాన్ని కలిగించడంతో దక్షిణాఫ్రికా మంచి పటిష్టస్థితిలో పడింది. కాలిన్స్ తేడైన ఏబర్‌ఖాన్ 60 నిమిషాలలో అరవై పరుగులకు 43 పరుగులను సాధించడంతో విన్నటి ఆట ముగిసింది.

ఇంగ్లండు జట్టులోని బౌలర్లలో హిగ్స్ 17 ఓవర్లలో 82 పరుగులకు స్కోరు చేశారు.

నిన్నటి టెస్టు పోటీని సుమారు 20 వేల ప్రేక్షకులు వీక్షించారు.

నండూ నటేకర్‌కు పురుషుల సింగిల్స్ టైటిల్

బొంబాయి, ఆగస్టు 27— నిన్న ఇక్కడ జరిగిన సి. సి. ఐ. బార్మింటన్ చాంపియన్‌షిప్ పోటీలలో నండూ ఎమ్. నటేకర్ (బొంబాయి) జాతీయ చాంపియన్ మరియు గోయల్‌ను ఓడించి పురుషుల సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకున్నాడు.

లోగడ జరిగిన దక్షిణ భారత బార్మింటన్ చాంపియన్‌షిప్ సైకిల్‌లో ఒక గేమ్‌లో నటేకర్‌పై గోయల్ గెలుపొందాడు. కాని ఈసారి అన్న గేమ్‌లలోను విజయం నటేకర్‌కు లభించింది. నటేకర్ 15-10, 18-16 స్కోరుతో చేసి విజయాన్ని పొందాడు.

నటేకర్ దక్షిణ భారత చాంపియన్‌షిప్ పోటీలో మాదిరిగానే ఓపెన్ రాంకర్‌తో కలసి అబ్దుల్ షేక్, విక్రమ్‌భట్‌లను 18-17, 15-11 స్కోరుతో ఓడించి పురుషుల డబుల్స్‌లో గెలుపొందాడు.

విన్నటి ఫలితాలు: పురుషుల సింగిల్స్; ఎన్. ఎం. నటేకర్ ఎస్ గోయల్‌ను 15-10, 18-16 స్కోరుతో ఓడించాడు.

పురుషుల డబుల్స్: నటేకర్, రాంకర్‌లు ఏ. ఐ. షేక్, వి. ఎం. భట్‌లపై 18-17, 15-11 స్కోరుతో గెలుపొందారు.

బొంబాయి, ఆగస్టు 27— ఆక్సోలలో నవ్వే ఆక్సోండు 30 వ తేదీన జరుగనున్న ఆసియా బార్మింటన్ చాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొనే భారత జట్టుకు నండూ ఎం. నటేకర్ నాయకత్వం వహిస్తారు.

ధరవరలు

విజయవాడ, ఆగస్టు 27—

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో కొత్తవి	310.00
పాతవి	275.00
పాలకొల్లులో కొత్తవి	280.00
పాతవి	350.00
అమలాపురం పాతవి	360.00
.. కొత్తవి	290.00

బియ్యం ధరలు

సంబర్లు (కిచిడి) 100 కి॥ గ్రా॥	74.00
అక్కుల్లు	63.00

దాన్యం ధరలు

అక్కుల్లు 75 కి॥ గ్రా॥	29.25
సంబర్లు (కిచిడి)	34.50

అపరాలు

కందులు 100 కి॥ గ్రా॥	80.0
మినుములు	65.00
పెసలు	79.00
శనగలు	141.30
వేరుశనగకాయ	100.00
వేరుశనగ పప్పు	142.50
వేరుశనగ నూనె	300.00

మద్రాస్ మార్కెట్

ఓపెనింగ్

మద్రాస్, ఆగస్టు 27—

వేరుశనగ నూనె	310.00
వేరుశనగ పిండి	35.75
ఆముదం నూనె	220.00
వేరుశనగ పప్పు	120.00

బారాబతి రాఫిల్

లో ప్రజలు తమ సొమ్మును నమ్మకంతో వినియోగిస్తారు.

ఎందుకనగా:—

1. గ్యారంటీ బహుమతులను ఇచ్చేరాఫిల్ ఇది ఒక్కటిమాత్రమే.
2. ఆరంభంలో పెద్ద మొత్తాలను ప్రథమ బహుమతిగా ప్రకటించి డ్రా తరువాత ఆ సంఖ్యను తగ్గించడం చేయని రాఫిల్ ఇదొక్కటి మాత్రమే.
3. మొదటి బహుమతిగా రు. 1,00,000/- (ఒక లక్ష రూపాయలు) లను బహూకరించే రాఫిల్ ఈ రాఫిల్ మాత్రమే.
4. దీని పేమెంట్లు చాలా శీఘ్రంగా జరుగుతాయి.
5. వ్యక్తిగతంగా ఏ వ్యక్తిచేగాక, ఒరిస్సా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కమిటీ ఆధ్వర్యాన ఈ రాఫిల్ నిర్వహింపబడుచున్నది.

మా "పూజా గ్రీటింగ్స్-1965" లో రు 1,00,000/-ల గ్యారంటీ ఫస్ట్ ప్రైజును గెలుచుకొనే సదవకాశాన్ని మీరు వినియోగించుకొనండి

ఒక టిక్కెట్టువెల ఒక్క రూపాయి — 18 టిక్కెట్లుగల ఫారం వెల రు. 12/-

ముగింపుతేదీ: 22-9-65 డ్రా తేదీ: 31-10-65

ఇతర వివరాలకు మీ స్థానిక దిస్ట్రిబ్యూటర్లను సంప్రదించండి, లేకపోతే ఈ క్రింది చిరునామాకు వ్రాయండి:—

భైరబ్ చంద్రమహంతి, గౌరవ కార్యదర్శి,
బారాబతిరాఫిల్ కమిటీ - కటక్ - 5.

కృతజ్ఞతాభివందనములు

మా ఆహ్వానాన్ని మన్నించి మా పుత్రిక చి॥సౌ॥ వీణాకుమారి, చి॥ రామలింగేశ్వరరావుల వివాహానికి విచ్చేసి, జయప్రదంగా జరిపించిన పెద్దలకు, బంధువులకు, మిత్రులకు, అనివార్య కారణాలవల్ల రాలేక శుభాశీస్సులను అందజేసినవారికి మా హృదయపూర్వకాభివందనములు. ఇట్లు,

వీరమాచనేని మధుసూదనరావు,
సరోజిని



Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2. Editor: Narla Venkateswara Rao.